# సిఎం కేసిఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం

- 11న రాష్ట్రస్థాయి గిరిజన ఆత్మగౌరవ సభ
- రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్



ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం అని రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఎంపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 11న షామీర్‌పేట్‌లోని ఎస్.ఆర్ పుష్పా కన్వెన్షన్‌లో రాష్ట్రస్థాయి గిరిజన ఆత్మగౌరవ సభ నిర్వహిస్తు న్నామని ఈ సభకు

2లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 10, నవంబర్ 2023 | 16 పేజీలు




## కేసీఆర్ దీవెనలతో ఐదోసారి..

# తొలి అడుగు వేస్తున్నా..

అనునిత్యం ప్రజా సంక్షేమానికి నిబద్ధతతో కట్టుబడి ఉన్నాం

పశ్చిమ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్

16లో..

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో కేసిఆర్ దీవెనలతో ఐదోసారి అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు తొలి అడుగును వేస్తున్నానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఇప్పుడు రానున్న రోజుల్లో ఎల్లప్పుడు ప్రజాక్షేత్రంలో ఉన్నాను, పార్టీ ప్రతిష్టతకై పాటుపడుతూ నిబ ద్ధతతో పనిచేస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలా పని చేస్తు న్నాన న్నారు. బిఆ ర్ఎస్ పార్టీ

2లో..

## ఎర్రబెల్లి దయాకర్‌రావు....

# 'నమ్మక ద్రోహి'

2 పేజీలో...

- డీలర్ దయాకర్‌రావు.. డాలర్ దయాకర్‌రావుగా ఎలా మారారు
- రిజర్వాయర్ ఖర్చును పెంచి రూ.250కోట్లు దోచుకున్నాడు
- రేషన్ డీలర్‌గా జీవితం ప్రారంభించిన ఎర్రబెల్లికి వందల ఎకరాల భూములు ఎక్కడివి..?
- టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :

బీఆర్ఎస్ నేత, తెలంగాణ రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో గురువారం జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ ఎర్రబెల్లి దయాకర్‌రావు శత్రువులతో చేతులు కలిసి తనకు ద్రోహం చేయడంవల్లే తాను జైలుకు వెళ్లాల్సి వచ్చిందని ఆరోపించారు. 40ఏళ్ల క్రితం డీలర్‌గా ఉన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇప్పుడు డాలర్ దయాకర్‌రావుగా ఎలా మారారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఎర్రబెల్లి ఒక నమ్మకద్రోహి.. మిత్ర ద్రోహి అని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. పాలకుర్తిలో గత నలభై ఏళ్లుగా ఎర్రబెల్లి ఏకచత్రాధిపత్యం వహించా రని, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆయన హయాంలో వంద లాదిమంది సర్పంచ్‌లు ఆందోళనలు, ఆత్మహత్యలు చేసుకున్నారని రేవంత్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. తండాలు, ఆదివాసీ గూడెలలో ఆత్మహత్యలు చేసుకుంటే ఆ సర్పంచ్‌లకు బిల్లులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ ప్రాంతంలో రూ.360కోట్లతో ప్రారంభించిన రిజ ర్వాయర్ ఖర్చును రూ.700కోట్లకు పెంచి రూ.250కోట్లను ఎర్రబెల్లి దోచు కున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు దోచుకుంటుంటే రాజేందర్‌రెడ్డి కుటుంబం దానధర్మాలు చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. పంచాయతీరాజ్

## ఎన్నికల... నిర్వహణలో అధికారులు....

# అప్రమత్తంగా ఉండాలి



జిల్లా ఎన్నికల అధికారి శశాంక

మహబూబాబాద్,నవంబర్9, ప్రభాతవార్త

ఎన్నికల నిర్వహణలో అధి కారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల వ్యయపరిశీలకుడు బాబు రాయ అధికారులను ఆదే శించారు. గురువారం కంట్రోల్ రూం పనితీరును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంకతో కలసి సంద ర్శించి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల నోడల్ అధికా రులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు నిర్వహిస్తున్న ఎన్నికల విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక వివరిస్తూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సివిజల్ యాప్ 1950కాల్‌సెంటర్ మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ సువిధ యాప్ పర్మిషన్స్ స్టాటిస్టికల్ సర్వే టీమ్స్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ పనితీరును తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వ్యయ పరిశీలకులు సూచించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీంగ్ కేంద్రాలలో మౌళిక

# వసతుల కల్పన

సాధారణ ఎన్నికల పరీశీలకులు అభయ్ నందన్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం పోలీంగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన మౌళిక సదు పాయాల కల్పన జరగాలని భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా అన్నారు. గురు వారం జంగేడు, వేశాల పల్లి పరిధిలో ఉన్న 48, 58పోలీంగ్ కేంద్రాలను భూపాల పల్లి అసెంబ్లీ నియోజక వర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా సంబం ధిత తహశీల్దార్‌లు,

8 పేజీలో...

# కోలాహలంగా చల్లా నామినేషన్

### - తరలివచ్చిన పార్టీ శ్రేణులు

పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త

ఒకవైపు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నామినేషన్.. ఇంకోవైపు వెల్లువలా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలతో పరకాల పట్టణం పూర్తిగా గులాబీ మయంగా మారింది.పరకాల నియోజక వకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం నామినేషన్ వేశారు. ముహూర్తం సమయానికి చల్లా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి శ్రీనివాస్‌కు అందజేశారు.తొలుత నియోజక వర్గంలోని పలు ఆలయాలను కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వ





హించారు. అనంతరం పరకాలకు చేరుకొని నామి నేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అంద జేశారు.స్థానిక పార్టీ కార్యాలయం నుంచి భారీ సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు,శ్రేయోభిలాషులతో కలిసి ఆయన ఆర్డీవో కార్యాలయానికి వచ్చి తమ నామి నేషన్ పత్రాలను అధికారులకు సమ ర్పించారు. కార్యకర్తలతో పాటు కుటుంబ సభ్యులు కూడా ధర్మారెడ్డి వెంట ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉదయం నుంచే పట్టణంలో కోలాహలంగా పార్టీ కార్యకర్తలు హల్‌చల్ చేశారు.ద్విచక్ర వాహనాలపై కార్యకర్తలు కేరింతలు కొడుతూ ర్యాలీ నిర్వహించారు. ఎన్ని కల్లో మళ్లీ చల్లా ధర్మారెడ్డి గెలవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.గతంలో కంటే ఈ సారి చల్లా నామినేషన్‌కు ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావటంతో శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది.కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడతా:చల్లా ధర్మారెడ్డి నామినేషన్ దాఖలు చేసిన తర్వాత చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని తప్పక నిలబెడతానని చెప్పారు.ప్రజల అండ దండలు తనకు ఉన్నాయని,ఈ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తానన్న ధీమా వ్యక్తం చేశారు.ఈ నెల 10



నుంచి నవంబర్ 28 వరకు అలుపెరగని ప్రచారం చేస్తానని చెప్పారు.పార్టీ కార్యకర్తల అండతో పరకాల నుంచి మూడోసారి విజయం సాధించనున్నట్లు ఆయన జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి చల్లా జ్యోతి, నియోజకవర్గంలోని ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీలర్ దయాకర్‌రావు.. డాలర్ దయాకర్‌రావుగా ఎలామారారు..!!

మొదటి పేజి తరువాయి :

పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆయన హయాంలో వంద లాది మంది సర్పంచ్‌లు ఆందోళనలు, ఆత్మహత్యలు చేసు కున్నారని రేవంత్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. తండాలు, ఆదివాసీ గూడెలలో ఆత్మ హత్యలు చేసుకుంటే ఆ సర్పంచ్‌లకు బిల్లులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ ప్రాంతంలో రూ.360కోట్లతో ప్రారం భించిన రిజర్వాయర్





ఖర్చును రూ.700 కోట్లకు పెంచి రూ.250 కోట్లను ఎర్రబెల్లి దోచు కున్నారని రేవంత్‌రెడ్డి ఆరో పించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు దోచు కుంటుంటే రాజేం దర్‌రెడ్డి కుటుంబం దాన ధర్మాలు చేస్తున్నారని ఆయన ప్రశం సించారు. పంచా యతీ రాజ్ శాఖమంత్రిగా సర్పంచ్‌ల సమస్యలు పరిష్క రించడానికి ప్రయ త్నించ లేదని విమర్శించారు. రేషన్ డీలర్‌గా జీవితం ప్రారంభించిన ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయని ఆయన ఆరోపించారు. నమ్మించి మోసం చేయడంలో ఆయనను మించిన వారు లేరని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు,సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.గురువారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్‌తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఈ నెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు గ్రామాలు, పట్టణాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు,ఫ్యాన్,రెలింగ్ తి సహా ర్యాంపులు, తదితర సౌకర్యాలు,వసతులు కల్పించాలని అన్నారు.గ్రామాల్లో పంచాయతీ, పట్టణాల్లో మున్సిపల్ వర్కర్‌లతో ఏర్పాట్లు చేయించాలని అన్నారు.జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా



పంచాయతీ అధికారి,మున్సిపల్ కమీ షనర్‌లు, పంచాయతీ ఇంజనీరింగ్ అధి కారులు సమ న్వయంతో పనులు పూర్తిచేసి పోలింగ్ నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే మోడల్ పోలింగ్ కేంద్రాలు, మహిళా, యువత, దివ్యాంగులకు ప్రత్యేకించిన పోలింగ్ కేంద్రాల్లో వసతులతో పాటు అందంగా, అవసరమైన పనులు చేపట్టి తీర్చిదిద్దాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.





### ఎన్నికల నిర్వహణలో అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి :

ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల వ్యయపరిశీలకుడు బాబు రాయ అధికారులను ఆదేశించారు. గురువారం కంట్రోల్‌రూం పనితీరును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంకతో కలసి సందర్శించి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు నిర్వహిస్తున్న ఎన్నికల విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక వివరిస్తూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సివిజల్ యాప్ 1950కాల్‌సెంటర్ మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ సువిధ యాప్ పర్మిషన్స్ స్టాటిస్టికల్ సర్వే టీమ్స్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ పనితీరును తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వ్యయ పరిశీలకులు సూచించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సిఎం కేసిఆర్‌పాలన

# గిరిజనులకు స్వర్ణయుగం

మొదటి పేజి తరువాయి :

తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం అని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఎంపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 11న షామీర్‌పేట్‌లోని ఎస్.ఆర్ పుష్పా కన్వెన్షన్‌లో రాష్ట్రస్థాయి గిరిజన ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు హాజరవుతారని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఏమాత్రం పట్టించుకోలేదని గిరిజన బిడ్డలను ఆదుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు గిరిజన ద్రోహులని అన్నారు. గిరిజన రిజర్వేషన్‌ను బిజెపి అడ్డుకుంటుందన్నారు. కాంగ్రెస్, బిజెపిలు అమలుకాని హామిలతో ప్రజల ముందుకు వస్తున్నారని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎంపి మాలోతు కవిత, కురవి ఎంపిపి పద్మావతిరవి, మండలపార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, నాయకులు పిచ్చిరెడ్డి, ముండ్ల రమేష్, వేణుగోపాల్‌రెడ్డి, రాము, రామచంద్రయ్య, యతిరాజు, బోడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### అండగా ఉంటా

# ఆశీర్వదించండి

**వారసంతలో జీవన్‌రెడ్డి ప్రచారం**

**చిరు వ్యాపారులకు అండగా ఉంటామని జీవన్‌రెడ్డి హామీ**

**మా ఓటు మీకే సారు అంటూ జీవన్‌రెడ్డికి చిరు వ్యాపారుల భరోసా**

**తమ ఓటు కాంగ్రెస్‌కే నంటు పలువురి హామీ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

చిరు వ్యాపారులు ఆర్థికంగా లాభం చేకూర్చేందుకు అంగడి చిట్టి రద్దు చేయించామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి చిరు వ్యాపారులను అభ్యర్థించారు.జగిత్యాల పట్టణంలో గురువారం వారసంతలో జీవన్‌రెడ్డి ప్రచారం చేశారు.అంగడి చిట్టి రద్దు చేశామని,తోపుడు బండ్ల వ్యాపారులు,కూరగాయల వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా అండగా ఉంటామని జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త**

పరకాల కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా రేవూరి ప్రకాష్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. మొదట వరంగల్ నగరంలోని ములుగు రోడ్డు అయ్యప్ప స్వామి దేవాలయంను దర్శించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు, కార్యకర్తల నడుమ పరకాల ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం ఇస్తానని బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఆశ చూపించి మోసం చేయడంలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వాపోయారు.



కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలకు సేవ చేసే పార్టీ అని, 30 ఏళ్ల రాజకీయ అనుభవంలో ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా మందుకెళ్తున్నాన న్నారు. ప్రజా సంక్షోమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పరకాల పట్టణ అభివృద్ధి అనేది ఆగిపోయిందని, తాను గెలిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 డిక్లరేషన్‌లను కచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటు నుంచే అమలు చేస్తామన్నారు. తను నిజాయితీగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ ఇనగాల వెంకట్రామిరెడ్డి, దోమ్మాటి సాంబయ్య, పరకాల, నడికూడ, మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కోయ్యాడ శ్రీనివాస్, ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ల జోరు

**-II నామినేషన్లు దాఖలు**

**పరకాల, నవంబర్ 9 ప్రభాతవార్త**

నామినేషన్ ఘట్టం మొదలయ్యాక గురువారం 6వ రోజు భారీ సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు నాయకులు కార్యకర్తలతో తరలివచ్చి నామినేషన్లు సమర్పించారు. మంచి ముహూర్తం అధినాయకత్వం ఆదేశాలు పెద్దల దీవెనలు వెరసి గురువారం పరకాల శాసన సభ్యుడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం మధ్యాహ్నం 11:30 గంటలకు మొదటి సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌కు అందించారు. మంచి రోజు మంచి ముహూర్తం ఉందనే కారణంతో జాతీయ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి తన అనుచరులతో వచ్చి నామినేషన్ పత్రాలను అందించారు. అదేవిధంగా బిజెపి అభ్యర్థి కాళీ ప్రసాద్ రావు తరుపున ఆయన సతీమణి కూడా తన నామినేషన్‌ను ఎటువంటి ఆర్భాటం లేకుండా వచ్చి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించి నిశ్శబ్దంగా వెళ్లిపోయారు. అదేవిధంగా చైతన్య యువజన పార్టీకి చెందిన అబ్బాడి బుచ్చిరెడ్డి, ఎంసిపిఐ(యు) పార్టీకి చెందిన గోనె కుమారస్వామి, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరపున శనిగరపు రమేష్, భారతీయ స్వదేశి కాంగ్రెస్ పార్టీ తరపున దొంతుల శ్రావణ్ కుమార్‌లు తమ నామినేషన్ పత్రాలను అందించి వెళ్లారు. స్వతంత్ర్య



అభ్యర్థులుగా గుండా రాము, ఉప్పల శ్రీనివాస్, సోల్తీ కిరణ్ కుమార్ గౌడ్, నామినేషన్ పత్రాలను అందించారు. ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు వేసి సెట్లను రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌కు అందించారు. ఈ నెల 3 నుంచి గురువారం వరకు 27 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

## ప్రజాసేవ కోసం పునరంకితం అవుతాం..

**-బిజేపి అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి**

**చిట్యాల, నవంబర్ 9, ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి కోరారు. ఈమేరకు మండలంలోని జడలోపేట, భావుసింగ్‌పల్లి, గోపాలపురం, గాంధీనగర్‌లలో గురువారం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.



ఈసందర్భంగా కీర్తిరెడ్డి మహిళా ఓటర్లు తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఈసందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మఅలు చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటుందని ఆరోపించారు. మహిళా అభ్యర్థిగా తనను ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి కోసం పునరంకితమై ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, జిల్లా, మండల నాయకులు రాజేందర్, మైదం శ్రీకాంత్, కుమారస్వామి, రఘు, రవీందర్, సదానందం, శ్రీహరి, గుండా సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల గోడు పట్టేదెవరికీ..!

**-ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువు దోపిడి..**

**-ఆవేదన వ్యక్తం చేస్తున్న ఎడ్లపల్లి రైతులు**

**మల్హార్‌రావు, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాలు, దాని అనుబంధ సంస్థ అయినా డిసిఎంఎస్ సెంటర్లు మాత్రమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుంటే మండలంలోని కొన్ని గ్రామాలకు మ్యాక్సీ కొనుగోలు కేంద్రాలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడం పట్ల తీవ్రంగా నష్టపోతున్నామని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వర్షాకాలం వేసంగి పంటలను ధాన్యం కొనుగోలు సెంటర్లో విక్రయిస్తే మిల్లర్లు, నిర్వాహకులు ఏకమై 40కిలోల బస్తాకు నాలుగు కిలోల చొప్పున కటింగ్ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంపై రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈవర్షాకాలం పంటకు గాను అధికారులు చొరవ తీసుకొని రైతుల గోడు పట్టించుకోవాలని, తేమ పేరుతో కటింగ్ చేస్తున్న మిల్లర్లపై తగు చర్యలు తీసుకొని రైతులను నష్టపోకుండా చూడాలని రైతులు జిల్లా అధి



కారులను వేడుకుంటున్నారు. లేనిపక్షంలో సెంటర్‌లలో ధర్నాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. రైతులు బత్తుల చంద్రయ్య, తోట శ్రీనివాస్, రాజసమ్మయ్య, రవి, రాజేష్, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిగా కంబంపాటి

**-అదిష్టానం నుండి గ్రీన్ సిగ్నల్**

**-నామినేషన్ పత్రాలు దాఖలు**

**నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ నర్సంపేట శాసన సభ అభ్యర్థిగా కంబంపాటి పుల్లారావు (ప్రతాప్)ను ఆ పార్టీ అదిష్టానం ప్రకటించడంతో



ఆయన గురువారం నామినేషన్ ప్రతులను దాఖలు చేశారు. ఇంతకాలం అభ్యర్థి ఖరారులో బాజాపా పార్టీ వెనుకంజలో ఉండగా నేడు అభ్యర్థిని ఖరారు చేయడంతో నామినేషన్ పత్రాలను ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి అందజేశారు. ఆయనతో పాటు ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఒడ్డెపెల్లి నర్సింహరాములు పాల్గొ న్నారు. అదేవిధంగా బిఎస ్పి పార్టీ అభ్యర్థిగా గుండాల మదన్‌కుమార్, గటిక అజయ్‌కుమార్, బానోతు ప్రేమ్‌లాల్‌లు నామినేషన్లు వేయగా బిఆర్ఎస్ పార్టీ తరుపున పెద్ది సుద ్ర్శన్‌రెడ్డి నామినేషన్ వేశారు. జనశంకారావం పార్టీ తరుపున ఆడెల్లి లత తమ నామినేషన్లను అందించారు.

## నేరాలు-దారుణాలు

### 15 లీటర్ల గుడుంబా స్వాధీనం



**నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**

పట్టణ శివారులో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై 50 కిలోల బెల్లం, రెండు కిలోల పట్టికతో పాటు 15 లీటర్ల గుడుంబా తరలిస్తుండగా ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. కొత్తగూడ మండలం పొగుళ్లపల్లికి చెందిన భూక్య తిరుపతి నెక్కొండ మండలం గంగ్యాతండాకు చెందిన బానోతు సురేష్‌లను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా శాసన సభ ఎన్నికలు జరుగుతున్నందున అక్రమ మద్యం నిల్వాలు అక్రమ సరఫరాలు చేయకూడదని ఇలాంటి సమాచారం ఏదైనా ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

### బిఆర్ఎస్ పార్టీకి ఎల్‌హెచ్‌పీఎస్ సంపూర్ణ మద్దతు

**నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**



రాభోయే శాసన సభ ఎన్నికల్లో లంబాడ హక్కుల పోరాట సమితి సంపూర్ణంగా బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర పూల్‌సింగ్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్‌లు తెలిపారు. గురువారం పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలంయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లంబాడ హక్కుల సాధన కోసం 25 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తుంటే కాంగ్రెస్, టీడీపీ పార్టీలు పట్టించుకోలేదని ముఖ్యమంత్రి కేసిఆర్ లంబాడీల సమస్యలను గుర్తించి తండాలను గ్రామపంచాయతీలుగా చేశారని తామెంతో తమకు వాటా ఇచ్చేందుకు సహకరించారని, పోడు భూములకు హక్కు పత్రాలు, రైతుబంధు, గిరివికాసం ద్వారా బోరుబావులు మంజూరి చేశారని హైదరాబాద్‌లో బంజరా భవన్ నిర్మించారని తెలిపారు. రాష్ట్రంలో 45లక్షల లంబాడి జనాబా ఉందని అదేవిధంగా పది శాతం రిజర్వేషన్ సైతం అమలు చేశాడన్నారు. ఇందుకోసమే తాము బేషరతుగా బిఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటిస్తూ నర్సంపేటలో పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి వాసునాయక్, జిల్లా అధ్యక్షుడు జగన్‌నాయక్, డివిజన్ అధ్యక్షుడు మేగ్యానాయక్, వెంకట్, సునిల్‌నాయక్‌లు పాల్గొన్నారు.

### ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**దుగ్గొండి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా పాటు పడాలన్నారు. నేడు ముద్దునూరు గ్రామం నుండి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రచార కార్యక్రమం ప్రారంభిస్తున్నారన్నారు. గ్రామాల నుండి అధిక సంఖ్యలో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకేషి కమలాకర్, తుమ్మలపల్లి మమేందర్, మేర్గు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# భాజాపాతోనే అభివృద్ధి సాధ్యం..



**-భాజాపా మంథని ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ రెడ్డి**

**-తాడిచర్లలో భారీ చేరికలు**

**మల్హర్‌రావు, నవంబర్ 9, ప్రభాతవార్త**
భాజాపాతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని భాజాపా మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. మండలకేంద్రమైన తాడిచర్లలోని పెద్దమ్మ గుడి ఆవరణలో తాడిచర్ల, ఎడ్లపల్లి గ్రామం నుండి ముదిరాజ్ కులస్థులు చొప్పరి రాజు ఆధ్వర్యంలో సుమారు 500మంది సునీల్ రెడ్డి సమక్షంలో భాజాపా తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, పుట్ట మధులు చేసిన అభివృద్ధి ఏమి లేదని, ఈఎన్నికల్లో రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా భాజాపాకి ప్రజలు పట్టం కడుతారని అన్నారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీసీ ముఖ్యమంత్రి నినాదంతో ముందుకు వస్తున్న భాజాపాకి ప్రజలు మద్దతు తెలిపి భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. భాజాపాతోనే ఈప్రాంతంలో నమ్ముకున్న ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మంథని ప్రాంతానికి ఒక ఇండస్ట్రీస్ గానీ కార్పోరేట్ ఆసుపత్రి గానీ, మెడికల్ కళశాల తీసుకురాలేని నాయకులకు ఈఎన్నికల్లో ఓటు అడిగే అర్హత వారికి లేదన్నారు. భారాస పథకాలు కేవలం కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయని, ప్రజలకు మాత్రం చేరుతలేవన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్, బిజేపి మండల అధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రాగం సతీష్ యాదవ్, నేరేడుకొమ్మ సుగణాకర్ రావు, గంధం ఓదేలు, కార్యదర్శి ఊట్నూరి శ్రావణ్ కుమార్, శక్తికేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, భాజాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన చల్ల నారాయణ రెడ్డి

**-ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన చల్లా -మంథనిలో బిఎస్పీ జండా ఎగురవేయడం ఖాయం -ధీమా వ్యక్తం చేసిన బిఎస్పీ అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి**



**కాటారం, నవంబర్ 9, ప్రభాతవార్త**
బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం మంథనిలో బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అంతకముందు కాటారం సబ్ డివిజన్ మండలాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి ర్యాలీగా బయలు దేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.హనుమా నాయక్‌కు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి మాట్లాడారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో మంథని నియోజకవర్గంలో బిఎస్పీ జండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. బహుజనవాదం అని జనాలను మభ్యపెట్టి ఆర్థికంగా వేలాది రూపాయలను సంపాదించుకున్నారే కానీ నియోజకవర్గంలో ప్రజలను బాగు చేసిన నాయకులు బిఆర్‌ఎస్, కాంగ్రెస్ ఇద్దరిలో ఎవ్వరూ లేరని అన్నారు. అక్రమంగా లక్షలాది కోట్ల రూపాయాలు, వేలాది ఎకరాల భూములు అరాచకాలు చేసి, ప్రజలను బెదిరించి లక్షల కోట్లు కూడపెట్టుకున్నారన్నారు. మంథని నియోజకవర్గంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రతి ఒక్కరికీ అండగా ఉండి అభివృద్ధి చేస్తానని ప్రజాముఖంగా తెలియజేసుకున్నారు. బిఎస్పీని గెలిపించి బహుజనుల ఐక్యతను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలియజేయాలని కోరారు. మంథని నియోజకవర్గంలో బహుజన రాజ్యాన్ని తీసుకొచ్చి దొంగల రాజ్యాన్ని పారదోలాలని పిలుపునిచ్చారు. హత్యలు చేసే నాయకులను, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యేనీ మంథని నియోజకవర్గం నుండి తరిమి కొట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు అట్టెం రమేష్, బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి, మాజీ ఎంపిపి చల్ల సుజాత, రామిళ్ల రాకేష్, బొడ్డు రాజ్ కుమార్, జాగరి నరేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం చేరువయ్యేలా చర్యలు చేపట్టాలి

**-క్రమం తప్పకుండా సిబ్బంది విధులకు హాజరు కావాలి -ఆసుపత్రిలో ప్రసూతి కేసులను పెంచాలి -జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్ -తాడిచర్ల పిహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ**



**మల్హర్‌రావు, నవంబర్ 9, ప్రభాతవార్త**
పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం చేరువయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారం మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, డెలివరీ రూమ్, వార్డులను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సమయపాలన పాటించాలని, ప్రభుకత్వ ఆసుపత్రిలో ప్రసూతి కేసులను పెంచాలని సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ కొమురయ్య, జిల్లా ఎమినైజేషన్ ప్రోగాం ఆఫీసర్ అన్వేషిణీ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజు, డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ ప్రత్యూష, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చల్ల నామినేషన్‌కు తరలిన బిఎస్పీ నాయకులు

**మల్హర్‌రావు, నవంబర్ 9, ప్రభాతవార్త**
మంథని నియోజకవర్గం బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం చల్ల నారాయణ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తుండడంతో వారికి మద్ధతుగా బిఎస్పీ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజ్ కుమార్, యాదవ సంఘం అధ్యక్షుడు బొంతల రాజు, రాగం ఐలయ్యల ఆధ్వర్యంలో సుమారు 500మంది కార్యకర్తలతో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. బహుజనులైన బిసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పార్టీగా బిఎస్పీని ప్రజలు ఆదరిస్తున్నారని, నారాయణ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని వారు ఆశాభావన వ్యక్తం చేశారు.



## ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడల్లో గిరిజన విద్యార్థుల ప్రతిభ

**-నేడు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్న విద్యార్థులు**

**-అభినందించిన గురుకుల బాలుర ప్రిన్సిపాల్ బుచ్చయ్య**



**కాటారం, నవంబర్ 9, ప్రభాతవార్త**
ఎమ్మడి వరంగల్ జిల్లా స్థాయి 67వ ఎస్‌జిఎఫ్ఐ హ్యాండ్ బాల్ అండర్-19 విభాగం సెలక్షన్ ట్రైల్స్‌లో గిరిజన గురుకుల బాలుర కళశాల నుండి టి.జితేందర్, బి.నరేష్, బి.వంశీ, జే.శేషు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నేటి నుండి 12వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు కళశాల ప్రిన్సిపాల్ జేకె బుచ్చయ్య తెలిపారు. ఈమేరకు ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జేకె బుచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్, పీడి మంతెన శ్రీనివాస్, పిఇటీ సతీష్, కోచ్ వెంకటేష్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.




## పట్టణ ప్రధాన కార్యదర్శిగా మాచర్ల సత్యం



**కాటారం, నవంబర్ 9, ప్రభాతవార్త**
ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ కాటారం పట్టణ ప్రధాన కార్యదర్శిగా మాచర్ల సత్యంని కాటారం పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి గురువారం నియమింపజేశారు. ఈసందర్భంగా నియామకమైన సత్యం మాట్లాడుతూ..నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు, కుంభం రమేష్ రెడ్డి,తెప్పెల దేవేందర్ రెడ్డి, చీమల రాజు, చీమల సందీప్, చీర్ల తిరుపతి రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, కొట్టె ప్రభాకర్, గోనె శ్రీనివాస్, మేడిపల్లి కిరణ్, ఆకుదారి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

**-అటవీ గ్రామాల్లో కొనసాగుతున్న విస్తృత ప్రచారం**

**-పోలంపల్లిలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై అవగాహన**

**మహముత్తారం, నవంబర్ 9, ప్రభాతవార్త**
బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మండలంలోని పోలంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు ఇంటింటా తిరిగి అవగాహన కల్పించి గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన 100రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలన్నీ అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాపు, పోలంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు రామినేని వెంకటరాజం, మహముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, రైతు కమిటీ అధ్యక్షుడు గుంపుల రామయ్య, ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, సీనీయర్ నాయకులు తాటి లచ్చయ్య, తాటి పోచయ్య, మహముత్తారం టౌన్ యూత్ ప్రసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు మడెం ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మంతెన వెంకటేష్, రాజబాబు, సతీష్, కృష్ణంరాజు, ఓదేలు, పోలం పెద్ద మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# నామినేషన్ల కోలాహలం

**- హన్మకొండలో జనజాతర - బలప్రదర్శనలో పోటీపడ్డ కాంగ్రెస్, కమలం పార్టీలు**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఈ నెల 30న జరుగు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థులుగా నామినేషన్ల పర్వం ప్రారంభం కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పక్షాన నాయిని రాజేందర్‌రెడ్డి, బిజెపి పార్టీ పక్షాన రావు పద్మలు తమ నామినేషన్లను దాఖలు చేస్తున్న సందర్భంగా తమ పార్టీ క్యాడర్‌తో కదం తొక్కారు. ఇరు పార్టీలు ఒకే రోజు నామినేషన్ వేయడంతో హన్మకొండ నగరమంతా జాతరను తలపించింది. మొదట కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి వెయ్యి స్థంబాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కాంగ్రెస్ క్యాడర్‌తో భారీ ర్యాలితో జనజాతర మధ్య ర్యాలీగా వచ్చి ఆర్డీవో కార్యాలయం వద్ద తమ నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం బిజెపి పశ్చిమ అభ్యర్థి రావు పద్మ హన్మకొండ ఆదాలత్ అమరవీరుల స్థూపం నుండి కమలం పార్టీ క్యాడర్‌తో తన అనుచరులతో కలిసి ర్యాలీగా బయల్దేరి హన్మకొండ ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కాగా ఇరు పార్టీలు బల ప్రదర్శనలో పోటి పడ్డారు. గురువారం నాటికి స్వతంత్ర్య అభ్యర్థులతో కలిసి వరంగల్ పశ్చిమకు 31మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు వరంగల్ పశ్చిమ రిటర్నింగ్ అధికారి రమేష్ తెలిపారు. జన ప్రభంజనంతో నగరమంతా నిండగా కొంత సేపు ట్రాఫిక్ జామ్ కాగా ట్రాఫిక్ పోలీసులు ప్రయాణికులకు అంతరాయం కలగకుండా ప్రధాన రహదారుల



గుండా వెళ్లు వాహనాలను కొంత సేపు దారి మళ్లించా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కాగా కాంగ్రెస్, కమలం అభ్యర్థులు వేర్వేరుగా నామి నేషన్లు దాఖలు చేసినప్పటికి నగరంలో రోడ్డు పోడుగూత భారీ ర్యాలీ నిర్వహించడంతో ఆయా పార్టీల కార్యకర్తల్లో జోష్ నెలకొంది.

### నేడు దాస్యం నామినేషన్..

నేటితో నామినేషన్ల గట్టం ముగియ నుండట ంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పశ్చిమ తాజా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ తన అనుచర క్యాడర్‌తో భారీ ప్రదర్శన ర్యాలీతో నామినేషన్ వేయనున్నట్లు వినయ్‌భాస్కర్ తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జంగా రాఘవ రెడ్డి



ప్రభాతవార్త-సుబేదారి:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేయడం జరి గింది. అదేవిధంగా ఏఐఎఫ్ బి సింహం గుర్తుపై మరో నామి నేషన్ దాఖలు చేయడం జరిగింది.నామినేషన్ దాఖలు ముందు భద్రకాళీ ఆలయంలో రాఘవ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ మాది కాంగ్రెస్ పార్టీ కుటుంబం నాకు ఇప్పటికీ అధిష్టానం మీద నమ్మకం ఉంది కాంగ్రెస్ పార్టీ భీఫామ్ ఇస్తారని,ఈ ఎన్నికల్లో సంహం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.వరంగల్ పశ్చిమలో బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు జంగా రాఘవరెడ్డి మధ్య మాత్రమే పోటీ ఉంటుందని,కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తనకు ప్రత్యర్థి కాదని జంగా రాఘవ రెడ్డి స్పష్టం చేశారు.

## స్వీప్ అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి




ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పట్టణంలోని పోచమ్మకుంట ఆరోగ్య కేంద్రం వద్ద ప్రోగ్రాం అధికారులు, డాక్టర్లు, సిబ్బందితో కలిసి జిల్లా, ఆరోగ్యశాఖాధికారి డా.బి.సాంబశివరావు స్వీప్ అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరు నవంబర్ 30వ తేదిన జరిగే శాసన సభ ఎన్నికల్లో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గతంలో జరిగిన ఎన్నికలలో వరంగల్ పశ్చిమ శాసన సభ నియోజక వర్గంలో అతి తక్కువ ఓటింగ్ శాతం నమోదు కావడం జరిగిందని తెలుపుతూ ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుందన్నారు. ఎన్నికలలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగిం చుకోవాలన్నారు. ప్లేకార్డులతో నినాదాలు ర్యాలీ నిర్వహించారు.

## ఆరూరికి నామినేషన్ మొత్తాన్ని అందించిన చిన్నారులు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వర్దన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు నామినేషన్ మొత్తాన్ని చిన్నారులు అందించారు. గురువారం ఆరూరి నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా నామినేషన్ కాషన్ డిపాజిట్ మొత్తాన్ని హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన చిన్నారులు వేముల చాతుర్య, బ్రాహ్మణీలు అందించారు. ఈ రోజు ఉదయం భద్రకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వర్దన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి రమేష్‌కు అందించారు. ముచ్చట గా మూడోసారి గెలవాలని ఆకాంక్షిం చారు. 2018 ఎన్ని కల సంద ్ర్భంలోనూ ఆ రూరి రమేష్‌కు ఈ చిన్నారులు నామి నేషన్ మొత్తాన్ని అందించారు.



# ప్రజల ఆకాంక్షను విస్మరించిన వినయ్ భాస్కర్

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త-సుబేదారి:

హన్మకొండ ప్రజల ఆకాంక్షను కష్ట సుఖాలను విస్మరించిన వినయ్ భాస్కర్ అవసరమా అని పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గురువారం నాయిని రాజేందర్ రెడ్డి వేయి స్తంభాల గుడి నుండి భారీ ర్యాలీతో బయలుదేరి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను,విద్యార్థులను నిర్వీర్యం చేసిందని అన్నారు.టిఎస్‌పిఎస్‌సి వైఫల్యం వల్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి యువజన వర్గాలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు అని అన్నారు.ప్రాణత్యాగాలు



చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలింది.గత 15 సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రావటం లేదు,ఎంతో కొంత వచ్చిన కూడా అవి సొంత ప్రయోజనాల కోసం సమకూర్చుకోవడానికి ఉపయోగించుకున్న స్థానిక ఎమ్మెల్యే,విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందింది.ఈ ప్రభుత్వాలు ప్రజలకు ఎప్పుడూ నిర్భంధం భయబ్రాంతులకు బ్రతకవలసిన దుస్థితి ఉందన్నారు.ఈ నియోజకవర్గం రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల కంటే ఎంతో వెనుకబడిపోయిందని,రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ స్థానంలో ఉండవలసిన హనుమకొండ వరంగల్ కాజీపేట సిటీ ఎంతో వెనుకబడిపోయిందని అన్నారు.హనుమకొండ నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాష్ట్రంలోనే 28వ స్థానానికి నెట్టివేసినారని అన్నారు.వరంగల్ పశ్చిమ ప్రజలు,ప్రజా సంఘాలు,విద్యార్థులు,ఉద్యమకారులు,నిరుద్యోగ ులు,కవులు కళాకారులు, నగర ప్రజలు నన్ను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ రావు దల్వి, వరంగల్ ఏఐసీసీ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, ఏఐసిసి సభ్యులు కొండపల్లి దయాసాగర్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ ఖుస్రు పాష, టిపిసిసి ఉపాధ్యక్షులు బండ్రు శోభారాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి రాజయ్య, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కౌటిల్ రెడ్డి, టిపిసిసి ప్రదాన కార్యదర్శి కూచన రవళీ, కార్పొరేటర్లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా నామినేషన్లు

పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త

నామినేషన్ వేసేందుకు పరకాల నామినేషన్ కేంద్రానికి ఏకకాలంలో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి చేరుకున్నారు.దీంతో ఒక్కసారిగా బిఆర్ఎస్,కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురు పడటంతో పరస్పర నినాదాలతో హోరెత్తించారు.ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలను పోలీసులు చెదరగొట్టారు.ఈ నేపథ్యంలో పరకాలలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.ఇంత జరుగుతున్న పోలీసులు బిఆర్ఎస్ నాయకులకు లొత్తులుగా మారి ప్రేక్షక పాత్ర వహిస్తున్నారంటూ ధ్వజమెత్తారు.గురువారం పరకాల ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థిగా చల్లా ధర్మారెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థిగా రేవూరి ప్రకాష్ రెడ్డిలు పరకాల పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేశారు.ఇరు పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేసే క్రమంలో కొద్దిగా గందరగోళ పరిస్థితి ఏర్పడింది.కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏసిపి కిషోర్ కుమార్, పరకాల, శాయంపేట సీఐలు జూపల్లి వెంకట రత్నం, మల్లేశం యాదవ్ సముదాయించి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.ఇరువురి పార్టీ కార్యకర్తలు చేసుకొని పోటాపోటీ నినాదాలు చేశారు.చిన్న తోపులాట కూడా జరుగడంతో భారీగా మోహరించిన పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు.



## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు


రాయపర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని షానీష్‌తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు గుగులోతు అండా గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్రునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌కు కొత్త పత్తి రాక

పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త



పరకాల వ్యవసాయ మార్కెట్‌లో కొత్త పత్తి పంట రాక ప్రారంభమైంది.కొత్త పత్తి పంట మార్కెట్ వస్తున్నప్పటికీ మార్కెట్ కమిటీ మాత్రం ఇంత వరకు సిసిఐ ప్రారంభమయ్యే తేదీని ప్రకటించటంలో జాప్యం చేస్తున్నట్లు సమాచారం.ఖరీఫ్ ప్రారంభ కాకముందే కొంత మంది రైతులు వేసిన పత్తి పంట చేతికి రావటంతో వారి పత్తి పంటకు మంచి ధర వస్తుందని ఆశతో రైతులు పత్తి పంటను మార్కెట్‌కు తరలిస్తున్నారు.పరకాల మార్కెట్‌లో సిసిఐ ఎప్పుడు ప్రారంభించేది ప్రకటించకపోవడం,పంటను ఇంటిలో పెట్టుకోలేక అమ్ముకునేందుకు సిద్దమవుతున్నారు.

# రెండు సార్లు మోసపోయాము.. మూడోసారి నమ్మకండి

- కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి

**నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టపెట్టి రెండుసార్లు మోసపోయామని మూడోసారి మేలుకోకుంటే కేసీఆర్ రాష్ట్రాన్ని అదోగతి పాలు చేస్తాడని ఏఐసిసి సభ్యులు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం నామినేషన్ వేసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఎంతో మంది నిరుద్యోగ యువకులు, వారి విలువైన ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న తెలంగాణలో మంచి పాలన చూస్తామని తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని బిఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టపెడితే పది సంవత్సరాలు పాలన చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ 25వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని ఆరు లక్షల కోట్ల అప్పుల్లో ముంచేశాడన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నామమాత్రంగా అమలు చేసి స్వలాభం కోసం తన కుటుంబ సభ్యుల పదవుల కోసం తెలంగాణ ప్రజలను ముంచాడన్నారు. మూడోసారి అప్రమత్తం కాకపోతే మరో ఐదేళ్లలో రాష్ట్రం అదోగతి పాలవుతుందన్నారు. రెండు రాష్ట్రాల్లో అధికారం పోయినా పర్వలేదనే ఉద్దేశంతో సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. ఇందిరమ్మ పాలన వస్తేనే తెలంగాణ ప్రజల బ్రతుకులు మారుతాయని బీఆర్ఎస్ మాటల మోసపూరిత మాటలను నమ్మకూడదన్నారు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని నియంత పాలన కొనసాగుతుందని ప్రజాస్వామ్య హక్కులు కాలరాయపడుతుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రంతో పాటు నర్సంపేట నియోజకవర్గం ఎంతో అభివృద్ధిని సాధించిందని ఈ సారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. నియోజకవర్గంలో పేరుకే కోట్ల అభివృద్ధి తప్పా ఎక్కడ ఏ పని పూర్తయిన దాఖలాలు లేవన్నారు. బిఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు గట్టిగా వీస్తున్నాయని ఈ సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారం చేపట్టాక ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతానన్నారు. బిఆర్ఎస్ పాలనలో లంచగొండితనం, అవినీతి, భూమాఫియా విపరీతంగా కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజలు మంచి మనస్సుతో ఆలోచించి బిఆర్ఎస్ పార్టీని తరిమికొట్టేందుకు చేతి గుర్తుపై ఓటు వేసి అధిక



మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఒట్ల కోసమే రాజకీయాలు చేశాడు తప్పా ఆయన చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే గెలుపు తథ్యమని భారీ మెజార్టీతో గెలుస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, రంజిత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్ణాటి పార్వతమ్మ, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, దండెం రతన్‌కుమార్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, దొంతి తనయుడు అభియుక్తరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దన్నకే మళ్లీ పట్టం కడుదాం

**నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పురవీధుల్లో పెద్దన్న కారు జోరు అభివృద్ధిపై పట్టున్న పెద్దన్నకే మళ్ళీ పట్టం కడుతాం అని దృఢ సంకల్పంతో ఉన్నారని కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని పదో వార్డులో ప్రజల ఆశీర్వదం కోరుతూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. నర్సంపేట మున్సిపాలిటీ



అభివృద్ధిని చూసి ఓటు వేయండి మన యొక్క నర్సంపేటకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చిన మీ బిడ్డగా మెదిలిన మన ప్రియతమ నాయకుడిగా ఆశీర్వదించాలన్నారు. అందరి కష్ట సుఖాల్లో ఉండి ఎవరికి ఏ ఆపద వచ్చిన అందరికి అందుబాటులో ఉండి అందరి బాధల్లో పాలు పంచుకున్న ప్రతి ఇంటి పెద్ద కొడుకు మన పెద్ది అన్న గడప గడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు నాడెం ఇందిర, కొమ్ము స్వరూప, మునిగాల పద్మ, దోనాల కవిత, బండి మంజుల, కుక్కల సమ్మక్క, మోడెం సౌందర్య, పోశాల సరిత, దండు నర్సమ్మ, ప్రతి కంఠం సంగీత, మానగాని కోమల, కొత్తగట్టు యాదమ్మ, చల్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# దొంతి గెలుపొందాలంటూ పాతముగ్ధుంపురంలో పూజలు



**చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గెలుపొందాలంటూ మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా బొడ్రాయి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను గడప గడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి రాష్ట్రంలోని పేద ప్రజలకు, నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, ఉపసర్పంచ్ కర్ణాకర్, క్లస్టర్ ఇంచార్జిలు, నన్నెబోయిన రమేష్, బొంత శ్రీనివాస్, కుండె కుమారస్వామి, సీనియర్ నాయకులు పోలేపల్లి భిక్షపతి భిక్షపతి, వేములపల్లి కుమారస్వామి, మేకల చిన్నస్వామి, కట్టూరి లక్ష్మణాచారి, మంచిగా స్వామి, వల్ల ఉప్పులయ్య, గుగ్గిరం భిక్షపతి, ఎస్కే పాషా, ఎస్కే బొత్త, సంపత్, భార్గవ్, కొండపర్తి గంగయ్య, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# వాగ్య, భూక్యతండాల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**నెక్కొండ, నవంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని లావిద్యవాగ్యనాయక్‌తండా, గ్రామపంచాయతీ పరిధిలోని భూక్యతండా వాసులు యువ నాయకుడు బోడ అనిల్ ఆధ్వర్యంలో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గిరిజన భవిష్యత్తు భవిష్యత్ మారాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు భూక్యతండా వాసులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో భూక్య కిషన్, భూక్య చిట్టిబాబు, భూక్య విజన్, భూక్య వీరస్వామి, భూక్య ఈరియా, భూక్య కీరు భూక్య రవి, భూక్య చందర్, ఉజ్జన్, బూక్య శ్రీను, అజ్మీర వాలియా, భూక్య బాలు, భూక్య రమేష్, బోడ ఈరియా, బోడ సురేందర్, లావుడిగా నరసింహులు, లావుడియా సామ్య, లావుడియా తిరుపతి, లావుడియా సూర్య రఘునాయక్‌లు చేరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భక్తి అశోక్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, బూరుగు సురేష్, బంజారపెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగాం వెంకన్న,



ముదిగొండ గ్రామ పార్టీ అధ్యక్షులు అనుముల శ్రీధర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వడ్డె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# నామినేషన్ దాఖలు చేసిన దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ పర్వంలో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి నామినేషన్ ప్రతులను ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి అందజేశారు. మొత్తం మూడు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆయనతో పాటు టిజెఎస్ రాష్ట్ర కార్యదర్శి అంబటి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, రంజీత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, వేముల సాంబయ్యగౌడ్, దండెం రతన్‌కుమార్, బత్తిని రాజేందర్, కర్ణాటి పార్వతమ్మ, దొంతి తనయుడు అభియుక్తరెడ్డిలు ఉన్నారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

# అభివృద్ధి చేసిన నాయకుడికే పట్టం కట్టాలి



**ఖానాపురం, నవంబర్ 9, ప్రభాతవార్త**

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికే పట్టం కట్టాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెరిపోతుల వెంకటేశ్వర్లు ఆర్ఎస్ఎస్ కన్వీనర్ బాలు అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించాలని నియోజకవర్గంలోనే విద్యావైద్యం, సాగునీటి రంగాలల్లో విజన్ ఉన్న నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను ఇంటింటికి వివరిస్తూ సుదర్శన్‌రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. పాఖాలకు గోదావరి జలాలు తీసుకొచ్చిన పెద్దికే పూర్తి మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, సదర్‌లాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి విస్మరించిన ప్రభుత్వాలు

**నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**



ఎన్నో ఆశలతో నిరుద్యోగ యువత త్యాగాలు చేసి స్వరాష్ట్రం సాధిస్తే తొమ్మిదిన్నర సంవత్సరాలు గడిచిపోయిన ఉపాధి కల్పన కలగానే మిగిలిందని ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణ యువకుల ముఖ్య కార్యకర్తల సమావేశం మోటెం సురేష్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ ఆవరణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతు కూలీ కార్మిక ఉద్యోగ సామాజిక సమస్యలు తెలిసిన వాడిగా నిత్యం పేద ప్రజల కోసం పోరాడుతున్న ప్రజా ఉద్యమకారుడిగా తనను ఆదరించి గెలిపిస్తే నర్సంపేట సమగ్ర అభివృద్ధికై ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని నీతి నిజాయితీ నిబద్ధత సామాజిక న్యాయం ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, యూపీఎస్ఎం సంఘ బాధ్యులు ఈర్ల రాజు, కసుబాల సతీష్, బెజ్జంకి రాజేష్, గడ్డం పవన్‌కళ్యాణ్, చామంతుల రతన్, అంజి, రాజు, ఖాజా, ముత్తయ్యలతో పాటు పేదలు పాల్గొన్నారు.

# ములుగు వార్త



## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి**

**నాగజ్యోతి గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి**

**బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు**



మంగపేట నవంబర్09, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురం అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెవెళ్ళాలని ఆయన కోరారు. కమలా పురంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో ములుగు నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, ములుగు జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పచ్చా శేషగిరిరావు, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఎస్‌కె.ఖుర్బాన్‌అలీ, మండల కమిటీ మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మీ, ఉపాధ్యక్షురాలు పంపన పార్వతి తదితర మండల, గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జోలికొస్తే కర్ణాటకలో పట్టిన గతే బీజేపీకి పడుతుంది

**-గంగేర్ల రాజారత్నం రాష్ట్ర ఉపాధ్యక్షులు**

మంగపేట రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ జోలికొస్తే కర్ణాటకలో పట్టిన గతే బీజేపికి పడుతుందని మాల మహానాడు కమిటీ హెచ్చరిస్తుందని తెలంగాణ మాల మహానాడు జిల్లా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంజేర్ల రాజారత్నం అన్నారు. ప్రధాన మంత్రి మోడీ ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎలాంటి హామీ ఇచ్చిన మాలల తీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరించారు. తెలంగాణలో మాల మాదిగలు ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాలల కంటే మాదిగలే ముందున్నారని, కావున ఇక్కడ ఎస్సీ వర్గీకరణ చేయవలసిన అవసరం లేదని, ఇంకా మాల మాదిగల స్థితిగతులు తెలుసుకోవాలనుకుంటే ఒక ప్రత్యేకమైన కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల లబ్ధి కోసం ఏ రాజకీయ పార్టీ అయిన వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకొని రావడం మంచిది కాదని, వర్గీకరణకు మద్దతు ఇచ్చే ఏ రాజకీయ పార్టీనైనా మాలల మద్దతు ఉండదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లికొండ యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్, కర్రి శ్యాంబాబు, జిల్లా నాయకులు కర్రీ కేశవరావు, మండల అధ్యక్షుడు జయరాజ్, మండల యూత్ అధ్యక్షుడు నాదారపు వీరస్వామి, మండల కార్యదర్శి జూపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా రేగా కళ్యాణి

**-నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క**

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా రేగా కళ్యాణిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి.అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల అధ్యక్షులు చిటమట రఘు, టౌన్ అధ్యక్షులు ఎండి.సులేమాన్ సమక్షంలో ఏర్పాటు చేసిన సభలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన బిజెపి అభ్యర్థి డా.అజ్మీర ప్రహ్లాద్

**సారంగపల్లిలో చందూలాల్ విగ్రహం ఆవిష్కరణ**

**ర్యాలీగా తరలివచ్చిన బిజెపి నాయకులు, కార్యకర్తలు**

**తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే**

**బిజెపి జాతీయ నాయకులు గరికపాటి మోహన్ రావు**

**బిజెపి ములుగు అసెంబ్లీ అభ్యర్థి డా. అజ్మీర ప్రహ్లాద్**

**నామినేషన్ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి**



ములుగు, నవంబర్ 9, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ ములుగు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డా. అజ్మీర ప్రహ్లాద్ గురువారం బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. తన అనుచరులతో మొదట గట్టమ్మ దేవాలయం వద్దకు వచ్చి గట్టమ్మ తల్లిని దర్శనం చేసుకొని అక్కడి నుండి ములుగు వరకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తన అనుచరులతో ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. మొదట ప్రహ్లాద్ తన స్వగ్రామం సారంగపల్లిలో తన తండ్రి మాజీ మంత్రివర్యులు స్వర్గీయ చందూలాల్ విగ్రహం ఆవిష్కరించి తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రహ్లాద్ తండ్రి విగ్రహం ఆవిష్కరించిన అనంతరం కన్నీటి పర్యాంతమయ్యారు. తన తండ్రి విగ్రహం ముందు బీ ఫాం తీసుకొని నామినేషన్‌కు బయలుదేరి వచ్చి నామినేష వేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, బిజెపి అభ్యర్థి అజ్మీర చందూలాల్ మాట్లాడుతూ బిజెపి తెలంగాణ రాష్ట్రంలో లేకున్నా ములుగు జిల్లాకు గిరిజన యూనివర్సిటీ మంజూరు చేసి రూ. 900 కోట్లు కేటాయించిందని, సమ్మక్క సారలమ్మ గా నామకరణం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 55 ఏళ్లు పాలించి తట్టెడు మట్టి పోయలేని పరిస్థితి ఉందని, ఎమ్మెల్యే సీతక్కకు ఓటువేయడం వల్ల ఐదు సంవత్సరాలు ములుగు జిల్లా అభివృద్ధి వెనక్కి పోయినట్లేనని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిసు_ందని, రాష్ట్రాన్ని దోచుకుంటుందని ఆరోపించారు. ములుగు జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాయని, కేంద్రంలో 14, 15 వ ఫైనాన్స్ ద్వారా ఈ అభివృద్ధి చెందినట్లు వారు వివరించారు. స్వదేశీ దర్పణం పథకంలో భాగంగా హరిత హోటల్‌లు కట్టించిన ఘనత కేంద్రంలోని ఉన్న నరేంద్రమోడీదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలో లేకున్నా అనేక పథకాల రూపంలో అభివృద్ధికి నిధులు కేటాయించిందని తెలిపారు. పిడికెడు బియ్యం, సంచెడు కూరగాయలు పంచి అభివృద్ధి మొత్తం నేనే చేశానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణం చేసిన కాళేశ్వర ం ప్రాజెక్టులో నాణ్యత లోపించిందని, వేలాది కోట్ల రూపాయలు నీటి పాలయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర కృష్ణవేణి నాయక్, గిరిజన మోర్చ నాయకులు తాటి కృష్ణ, జిల్లా నాయకులు కొత్త సురేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికల జోరు



**పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క**

**రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యం**

**మోజార్టీయే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి**

**ఎమ్మెల్యే సీతక్క**

ఏటూర్‌నాగారం, నవంబర్ 9, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో గురువారం వివిధ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజలు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరగా, వారందరికీ ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ఒంటరి మహిళనైన నేను ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నా అధికార పార్టీ నాయకులు నన్ను టార్గెట్ చేస్తూ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా నియోజకవర్గ ప్రజలంతా తన వైపే ఉన్నారని, వారి ఆశీస్సులతో ములుగు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడంఖా యమని ఆమె అన్నారు. సీతక్క సమక్షంలో బీజేపీ నేత ఎర్రబెల్లి మనోజ్ కుమా ర్, బీఆర్ఎస్ మాలమహానాడు నాయకులు మాదరి రాంబాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొప్పుల సరిత, జిల్లా నాయకురాలు పాయం అనిత, బీజేపీ మాలమహానాడు జిల్లా యూత్ అ ధ్యక్షులు దాసరి కృష్ణ,బీజేపీ నాయకులు మార నర్సయ్య, మంతెన రమేష్, ఇర్సవడ్ల రామ్మూర్తి, ఎరకట్ల గోవింద్, కందికొండ యాకయ్య, చళ్ల సమ్మయ్య, ఎర్రకట్ల గౌరమ్మ, కంపెల్లి అరుణ, తోకల లక్ష్మీ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అ ధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల పార్టీ అ ద్యక్షులు చిటమట రఘు, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, సరికొప్పుల శ్రీనివాస్, ఎండి. సులేమాన్, పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త

పట్టణంలో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో విగ్రహానికి పూలమాల వేసి ఎబిఎస్ఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ 2004 నవంబర్ 9న అమరుడు బండి బిక్షపతి ప్రారంభించిన ఏబీఎస్ఎఫ్ విద్య! ఐక్యత!! పోరాటం!!! అనే నినాదంతో ఆవిర్భావించిన విద్యార్థి సంఘం 19 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై ఉద్య మాలతో పాటు సామాజిక అనిచివేతపై ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ అని ఆయన అన్నారు. సిద్దు, ప్రశాంత్, వినయ్, నరేందర్, రాజ్‌కుమార్, రఘు, రామకృష్ణ, ప్రసాద్, రాకేష్, రమేష్, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**-కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీతక్క**



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

బీజేపీ నేత ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ఎర్రబెల్లి మనోజ్, అధికార పార్టీ, బీజేపీ, వివిధ పార్టీ నేతలు, మహిళలు భారీ సంఖ్యలో ఎర్రబెల్లి మనోజ్ బీజేపీ నేత ఆధ్వర్యంలో కొప్పుల సరిత, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మహిళా జిల్లా అధ్యక్షురాలు, పాయం అనిత, జిల్లా నాయకురాలు ఆదివాసీ సంక్షేమ పరిషత్, దాసరి కృష్ణ, బీజేపీ నాయకులు, మాల మహానాడు జిల్లా యువత అధ్యక్షులు, మాధరి రాంబాబు బీఆర్ఎస్ నాయకులు, మాల మహానాడు నాయకులు, మార నర్సయ్య బీజేపీ నాయకులు, కందికొండ యాకయ్య, ఎరకట్ల గోవింద్, మంతెన రమేష్, ఇర్సవడ్ల రామ్మూర్తి, చల్ల సమ్మయ్య, ఎరకట్ల గౌరయ్య, కంపెల్లి అరుణ, తోకలలక్ష్మి, వివిధ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ఒంటరి మహిళా, ప్రతి పక్ష ఎమ్మెల్యే అయినా నన్ను ఇంత టార్గెట్ చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల అధ్యక్షుడు చిటమట రఘు, టౌన్ అధ్యక్షులు ఎండి.సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి కేసిఆర్‌ను గెలిపించాలి

**అభివృద్ధిని చూసి పట్టం కట్టాలి**
**గండ్ర నామినేషన్‌కు తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు**
**హాజరైన మంత్రి, ఎంఎల్‌సిలు చారి, సారయ్య**

*భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త*

తెలంగాణ ఏర్పడక ముందు ప్రజలు ఎంత గోస పడ్డారో, తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం ఎంత అభివృద్ధి జరిగిందో గుర్తించి మూడో సారి కేసిఆర్‌ను సీఎం చేసేందుకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాదోడ్ అన్నారు. భూపాలపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం నామినేషన్ వేసిన అనంతరం పట్టణంలోని జయశంకర్ విగ్రహం వద్ద నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తొలి శాసనసభ మాజీ సభాపతి, ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారి, ఎంఎల్‌సి, భూపాలపల్లి ఎన్నికల ఇంచార్జీ బస్వరాజు సారయ్య, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, రాష్ట్ర నాయకులు సాంబారి సమ్మారావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ పాల్గొన్నారు. అంతకుముందు జయ శంకర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాపై సీఎం కేసిఆర్‌కు ప్రత్యేకమైన ప్రేమ ఉందని, జిల్లా ఏర్పడిన అనంతరం ఎంతో అభివృద్ది జరిగిందని, తెలంగాణ ఉద్యమం కోసం, ఉద్యమ భావజాల ప్రసరణ కోసం తన జీవితాన్నే అర్పించిన మహానీయుడు జయశంకర్ పేరు మీద జిల్లాను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకుపోవాలని కోరారు. గతంలో పాలన చేసిన కాంగ్రేస్



హయాం లో విద్యుత్ కోతలు, రైతుల ఆత్మ హత్యలు, నీటితిప్పలు ఇలా అనేక సమస్యలు ఉండగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం కేసిఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక పథకాలను అమలు చేసినందున దేశానికి ఆదర్శవంతంగా నిలిచారని అన్నారు. మిషన్ భగీరథ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బందు, రైతు భీమా, రుణ మాఫీ, దళిత బందు, బీసీ బందు, ముస్లీం బందు, మెరుగైన విద్య, ఆరోగ్య సదూపాయాలను కల్పించారని అన్నారు. అంతే కాకుండా జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయటంతో పాటు వసతులను కల్పించరని, ప్రజలకు మెరుగైన పాలన అందించటం కోసం 33 జిల్లాలను ఏర్పాటు చేసి, సమీకృత భవనాలను నిర్మించారని పేర్కొన్నారు. కడుపులో బిడ్డ పుట్టినప్పటి నుండి బిడ్డ పెళ్లి అయ్యే వరకు ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని, పిల్లల చదువు కోసం గురుకుల పాఠశాలలు, పిల్లల విదేశీ విద్య కోసం పథకం అమలు, పెన్షన్ 1000 ఉండగా నేడు పెంచి ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. కర్ణాటకలో 3 గంటల విద్యుత్‌ను ఇస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ ఎందుకు అని అంటూన్నారని, మీకు 24 గంటల విద్యుత్ ఇచ్చే వారు కావాలా, లేక మూడు గంటల విద్యుత్ సరఫరా చేసే వారు కావాలా తేల్చుకోవాలని కోరారు. సీఎం కేసిఆర్ వచ్చినంకా కరువు లేదు, కర్ఫ్యూ లేదని, ఆనాటి కాంగ్రేస్ హయాంలో అన్ని రకాలుగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. మరో మారు కేసిఆర్‌ను సీఎం చేస్తే కేసిఆర్ ధీమా, ప్రతి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక భీమా, పెన్షన్‌ల పెంపు ఇచ్చి తీరుతారని అన్నారు. అనంతరం గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి మాట్లాడుతూ చిన్న గ్రామంగా ఉన్న భూపాల పల్లిని నియోజక వర్గంగా, మున్సి పాలిటిగా, జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేయటం జరిగిందని, పట్టణంను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించుటకు శక్తి వంచన లేకుండా పనిచేశామన్నారు. వార్డుల్లో నీటి సమస్యతో పాటు డ్రైనేజీ పనులను చేపట్టడం జరిగిందని, పనులు చేసిన కనుక ఓటు అడిగే హక్కు తనకే ఉందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూపాలపల్లి జిల్లా అభివృద్దిలో మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. ప్రచారంకు వచ్చే కొంత



మంది నాయకులు తనను తిట్టడం కోసం మాత్రమే వస్తున్నారని వారి మాయ మాటలు నమ్మి మోసపోరాదని, నిరంతరం ప్రజల మద్య ఉండి సేవ చేసే నాకు మరో మారు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇందులో భాగంగా రెండు వేల క్వార్టర్స్ నిర్మాణం చేపట్టి కార్మిక కుటుంబాలకు అందజేసేందుకు చర్యలు తీసు కున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పలు వార్డులకు చెందిన నాయకులు, కౌన్సి లర్‌లు పాల్గొన్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్ సందర్భంగా నియోజక వర్గంలోని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతుల కల్పన..

**మొదటి పేజి తరువాయి :**

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన జరగాలని భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా అన్నారు. గురువారం జంగేడు, వేశాలపల్లి పరిధిలో ఉన్న 48, 58పోలీంగ్ కేంద్రాలను భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా సంబంధిత తహాశీల్దార్‌లు, మున్సి పల్ కమీషనర్, నోడల్ అధికారులతో కలిసి పరిశీలించారు. పోలీంగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని, త్రాగునీరు, టాయిలెట్, మంచి వెలుగు, కరెంట్ సౌకర్యం, దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు, దివ్యాంగుల సహాయార్థం అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. నూతన ఓటర్లకు ఓటు వేసే ప్రక్రియ సులభంగా అర్థమయ్యే విధంగా ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు, ఈవీఎం వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఈపర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు సాధారణ పరిశీలకుల వెంట ఉన్నారు.

## కోలాహలంగా చల్లా నామినేషన్

**- తరలివచ్చిన పార్టీ శ్రేణులు**

*పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త*





ఒకవైపు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నామినేషన్.. ఇంకోవైపు వెల్లువలా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలతో పరకాల పట్టణం పూర్తిగా గులాబీ మయంగా మారింది.పరకాల నియోజక వకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం నామినేషన్ వేశారు. ముహూర్తం సమయానికి చల్లా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి శ్రీనివాస్‌కు అందజేశారు.తొలుత నియోజక వర్గంలోని పలు ఆలయాలను కుటుంబ సభ్యు లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం పరకాలకు చేరుకొని నామి నేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అంద జేశారు.స్థానిక పార్టీ కార్యాలయం నుంచి భారీ సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి ఆయన ఆర్డీవో కార్యాలయానికి వచ్చి తమ నామి నేషన్ పత్రాలను అధికారులకు సమ ర్పించారు. కార్యకర్తలతో పాటు కుటుంబ సభ్యులు కూడా ధర్మారెడ్డి వెంట ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉదయం నుంచే పట్టణంలో కోలాహలంగా పార్టీ కార్యకర్తలు హల్‌చల్ చేశారు.ద్విచక్ర వాహనాలపై కార్యకర్తలు కేరింతలు కొడుతూ ర్యాలీ నిర్వహించారు. ఎన్ని కల్లో మళ్లీ చల్లా ధర్మారెడ్డి గెలవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.గతంలో కంటే ఈ సారి చల్లా నామినేషన్‌కు ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావటంతో శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది.కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడతా:చల్లా ధర్మారెడ్డి నామినేషన్ దాఖలు చేసిన తర్వాత చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని తప్పక నిలబెడతానని చెప్పారు.ప్రజల అండ దండలు తనకు ఉన్నాయని,ఈ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తానన్న ధీమా వ్యక్తం చేశారు.ఈ నెల 10 నుంచి నవంబర్ 28 వరకు అలుపెరగని ప్రచారం చేస్తానని చెప్పారు.పార్టీ కార్యకర్తల అండతో పరకాల నుంచి మూడోసారి విజయం సాధించనున్నట్లు ఆయన జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి చల్లా జ్యోతి, నియోజకవర్గంలోని ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేశా.. ఓట్లు అడిగే హక్కు తనకే ఉంది

**- కేసిఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం**
**- అమీనాబాద్‌కు దొంతి చేసింది శూన్యం**
**- కాంగ్రెస్‌లో దొంతికి లభించని గుర్తింపు**
**- ఎన్నికల ప్రచారంలో పెద్ది ఘాటు విమర్శ**

*చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త*

గత ఎమ్మెల్యేల కంటే నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి చేసినందున ఓట్లు అడిగే హక్కు తనకే ఉందని నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలం లోని పెద్ది గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా అమీనాబాద్ గ్రామం నుండి మొదలైన ఎన్నికల ప్రచార ర్యాలీ పత్తి నాయక్ తండా, సూర్యపేటతండా, గొల్లబామ తండా, గొల్లపల్లి, ఖాదర్‌పేట, ఈర్యతండా, కోనాపురం, లింగాపురం కాల్‌నాయ క్‌తండా, ఉప్పరపల్లి, జీడిగడ్డతండా వరకు కొన సాగింది. ఆయా గ్రామాల్లో పెద్దికి కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ల బతుకమ్మలతో స్వాగతించారు. ఈ సందర్భంగా అమీనాబాద్‌లో పెద్ది మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నామన్నారు. ఒక్క అమీనాబాద్ గ్రామానికే రూపాయలు కోటి50లక్షల నిధులు మంజూరి చేయించానన్నారు. పల్లెలు, గ్రామాలు, తండాలు అనే తేడా లేకుండా వాడవాడన సీసీ రోడ్లు వేయించానన్నారు. గ్రామాలకు బీటీ రోడ్లు, రైతు వేదికలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, మహిళా బిల్డింగులు, వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు.

### కేసిఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం....

కాగా ముఖ్యమంత్రి కేసిఆర్ ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని పెద్ది అన్నారు. రాభోయే రోజుల్లోనే మరోన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు అవుతాయన్నారు. ఇక్కడి సమస్యలపై తాను అసెంబ్లీలో ఎన్నో సార్లు చర్చించానన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి స్పందించి అభివృద్ధికి సహకరిస్తాడన్నారు. వచ్చే ఐదేళ్లలో మేనిఫెస్టోలో చెప్పిన హామీలను అమలు చేసి తీరుతామన్నారు.

### అమీనాబాద్‌కు దొంతి చేసింది శూన్యం....

ఒకసారి ఎమ్మెల్యేగా కొన్ని సంవత్సరాల పాటు అధికార పార్టీలో ఉన్న ఈ గ్రామ వాసి దొంతి మాధవరెడ్డి అమీనాబాద్‌కు చేసింది ఏమిలేదన్నారు. కేవలం ఓట్ల కోసమే గ్రామాలకు వస్తాడన్నారు. అలాంటి వ్యక్తితో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అంతేగాక ఆ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలు అమలుకు సాధ్యం కాదన్నారు. కాగా దొంతికి కాంగ్రెస్‌లోనే తగిన గుర్తింపు లేదన్నారు. గతంలో ఒకసారి బీఫామ్ ఇచ్చి గుంజుకున్నారన్నారు. అంతేగాక నర్సంపేట నియోజకవర్గం మీదుగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇక్కడ ఆగకుండా వెళ్లాడన్నారు. ఈయన మాటకు పార్టీలో విలువ లేదన్నారు. అలాంటి వ్యక్తిని గెలిపిస్తే ఇబ్బందులు తప్పవన్నారు. మరోసారి తనకు అండగా నిలిచి ఎన్నికల్లో గెలిపిస్తే ఎల్లప్పుడు ప్రజాసేవకుడిగా నర్సంపేటలోనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జి రాయిడి రవీందర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, బాల్నె వెంకన్న, బుర్రి తిరుపతి, తూటి శ్రీనివాస్, కేతిడి వీరారెడ్డి, జక్క అశోక్, జున్నుతుల రాంరెడ్డి, ఎండి.రఫి, బద్దునాయక్, కంది కృష్ణచైతన్యరెడ్డి, మురహరిరవి, కొండేటి ప్రదీప్‌కుమార్‌తో పాటు ఆయా గ్రామాల బిఆర్ఎస్ సర్పంచ్‌లు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# చిరునవ్వుతో చిరువ్యాపారుల ఓట్లు అభ్యర్థించిన నన్నపునేని

**నరేందర్‌కు మద్దతుగా నిలిచిన వ్యాపార సంఘాలు**

**స్థానిక కార్పొరేటర్‌తో కలిసి డివిజన్‌లో విస్తృత ప్రచారం**

**బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్‌లోని పాత బీట్ బజార్‌లో స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌తో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బీట్‌బజార్‌లోని వ్యాపార సంఘాలు, దుకాణదారులను స్వయంగా కలిసి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరిచి మరోమారు గులాబీ సర్కారుకు హ్యాట్రిక్ అందించాలని వారిని ఆత్మీయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వాన తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందన్నారు. కాంగ్రెస్, బిజెపిలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు కాంగ్రెస్ 11 పర్యాయాలు అధికారంలో ఉండి మనల్నీ మోసం చేసి ప్రజలను ఓట్లుగా వాడుకుని పబ్బం గడిపారని మండిపడ్డారు. బిజెపి పార్టీ మత కల్లోలాలు సృష్టించి కుల మతాల మధ్య చిచ్చు పెట్టి ఆగం చేస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలి పించాలని కోరారు. ఈ





కార్య క్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్‌బాబు, ప్రముఖ వ్యాపా రవేత్త మహ్మద్ ఆలీ, డివిజన్ అధ్యక్షులు మర్రి రవి, వ్యాపార వాణిజనయ పెద్దలు, ముఖ్య నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

**బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు**

నన్నపునేని నరేందర్ నాయకత్వాన్ని బలపరుస్తూ తూర్పు నియో జకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలిచిన నాయకుడి సేవలకు ఆకర్షితులైన ఇతర పార్టీల నుంచి డివిజన్ల వారీగా రోజుకు వందల సంఖ్యలో ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు.

# వరంగల్ తూర్పు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థినిగా కొండా సురేఖ నామినేషన్

**పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేసిన కొండా సురేఖ**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త*

ప్రజల ఆశీర్వాదమే అంతిమ తీర్పుగా భావించి తూర్పు ప్రజల ఆత్మీయ అభిమానంతో ముందుకు వెళ్లతున్నామని కొండా సురేఖ, మురళీధర్‌రావు అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినిగా



వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాకు నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కూతురు కొండా సుష్మిత పటేల్, (చిట్టక్క) పాల్గొన్నారు. నామినేషన్ సందర్భంగా మీడియా పాయింట్ వద్ద కొండా సురేఖ, మురళీధర్‌రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అన్ని కులాల పేదల ప్రజలకు వడ్డీ లేని రుణాలను రూ.10 లక్షల వరకు ఇస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కార్పొరేషన్ లోన్స్‌లో పది సంవత్సరాల నుంచి పెద్ద ఎత్తున యువతకు అన్యాయం జరిగింద న్నారు. ఇప్పటి వరకు కూడా కార్పొరేషన్ లోనునస కూడా ఇవ్వలేదని ఇది చాలా బాధకర మన్నారు. వేల కోట్లతో నియోజక వర్గం అభివృద్ధి చేశామని, మాయ మాటలు చెబుతున్నారని విమ ర్శించారు. అనేక వర్గాలతో పాటు ప్రతి కులంలో అనేక మంది ఇబ్బం దులతో అవస్థలు పడుతున్నా, అప్పులతో బతుకుతున్నా ఎప్పుడూ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా నన్నపునేని నరేందర్ ఎవరిని పట్టించుకోలేదని, ఇప్పటికీ బిఆర్ఎస్ అభ్యర్థి అయిన నరేందర్‌ను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. అతను కారు టైరు, ఇంజన్ పగిలిపోయిందని ప్రజలే చెబుతున్నారని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపన్న హస్తంలాగా కాంగ్రెస్ ఎప్పుడు తోడు ఉంటుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో భూకబ్జాలు చేసే నన్నపునేని నరేందర్‌ను



వరంగల్ తూర్పు ప్రజానీకం ఓడిస్తారని, కొండా సురేఖ గెలుపు కోసం మనస్ఫూర్తిగా స్వాగతం పలుకు తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6గ్యారంటీ పథకాలతో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగు తుందని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మురళీధర్‌రావు మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతులు ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంటెస్ట్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కొండా అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధికి నిదర్శనం భద్రకాళి బండ్

**-ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్**

*ప్రభాతవార్త ప్రతినిధి హన్మకొండ*



బిఆర్ఎస్ పార్టీ చేసిన అభి వృద్ధికి నిదర్శనం భద్ర కాళి బండ్ అని బిఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజక వర్గ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచా రంలో భాగంగా భద్రకాళి బండ్ వాకర్స్‌తో మమేకమై ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎటు చూసినా అభివృద్ధికి ఏ ఇంటికి వెళ్లిన సంక్షేమం కనిపిస్తుందన్నారు. ఒక్క రంగం అని కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందన్నారు. అభివృద్ధి ఆగకుండా కొనసాగాలంటే మళ్లీ బీఆర్ పార్టీకి కారు గుర్తుపై ఓటేసి కేసిఆర్‌ని బలపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శివశంకర్, జోరిక రమేష్, డివిజన్ ప్రెసిడెంట్ వెంకన్న, వెంకటేశ్వర్లు, ఉమేష్, అఖిల్, దిలీప్, సంతోష్, ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుకారి శ్రీధర్‌రావు, మార్త రాజేందర్, విజయ్‌కుమార్, కిషన్‌రావు, విజేందర్, మల్లారెడ్డి పాల్గొన్నారు

## శంకర్‌నాయక్ గెలువాలని సమక్క సారక్క వద్ద మెక్కులు

*నెల్లికుదురు, నవంబర్ 9, ప్రభాతవార్త*



మహాబాద్ ఎమ్మెల్యేగా బానోతు శంకర్‌నాయక్ మూడో సారి గెలిచి, మంత్రి పదవి వరిం చాలని కోరుకుంటూ మహి మాన్విత మేడారం సమ్మక్క సారక్కలను గురువారం పోట లుతో మొక్కు సమర్పించు కున్నట్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేరని ఇండ్లు లేవాన్నారు. మానుకోట ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్ చేసిన అభివృద్ధి, కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమాలతో మూడోసారి కేసిఆర్ ప్రభుత్వం రావడం ఖాయమని, మహబాద్ ఎమ్మెల్యేగా బానోతు శంకర్‌నాయక్ మూడోసారి గెలిచి, మంత్రి పదవి రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. మా గ్రామం నైనాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్, సీనియర్ నాయకులు దండంపెల్లి వెంకటసాయిలు, బత్తిని అజయ్, పెరుమాండ్ల వీరభద్రు, నిమ్మకంటి శ్రీనివాస్, మామిండ్ల నర్సింహా చారి, చల్ల వెంకన్న, మధు, సంతోష్, వెంకటతేజ, శోభన్‌గౌడ్, గణేష్, యాకేష్, శ్యామ్ కుమార్‌లతో కలిసి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.

వరంగల్ వార్త

## 70 ఏండ్ల వృద్ధురాలిని కాపాడిన డిఆర్ఎఫ్ బృందం

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త*





గ్రేటర్ వరంగల్ మహానగరం 23వ డివిజన్ కొత్తవాడకు చెందిన సుమారు 70 సంవత్సరాల గాలి సమ్మక్క ఒంటరి వృద్ధురాలు కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధ పడుతున్నారు. గురువారం తెల్లవారు జామున ఆమె నివాసముంటున్న ఇంటి ఆవరణలో బావి ఉండగా చీకట్లో ప్రమాదవశాత్తు బావిలో పడిపోయింది. ఆమె ఏడుపు, కేకలతో చుట్టు పక్కల వారు ఇంటి ఆవరణలో వెతుకుతుండగా పక్కన ఉన్న బావిలో పడిపోయిన వృద్ధురాలిని గమనించారు. వెంటనే మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్‌కు తెలపగా ఆయన డిఆర్ఎఫ్ బృందానికి, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు సకాలంలో స్పందించి బావిలో నుండి వృద్ధురాలిని బయటకు తీసి ఒంటరి వృద్ధురాలి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్‌తో పాటు డిఆర్ఎఫ్ బృందానికి, ఫైర్ సిబ్బందికి స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన రావు పద్మ

*ప్రభాతవార్త-బాలసముద్రం:*




వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి హనుమకొండ ఆర్డీవో కార్యాలయానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ చేరుకున్నారు. రావు పద్మ వెంట కేంద్ర సహాయ మంత్రి అశ్విని చౌబే, మాజీ మేయర్ డా.టి.రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ ఉన్నారు. బిజెపి రీజనల్ మీడియా సెంటర్‌ని కేంద్ర మంత్రి అశ్విని చౌబే ప్రారంభించనున్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్ రోడ్ విష్ణుప్రియ గార్డెన్స్‌లోని సాయి బాంక్వెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన రీజనల్ మీడియా సెంటర్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించనున్నారు.

## ప్రచారం ముమ్మరం చేసిన బిఆర్ఎస్ నాయకులు

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 19వ డివిజన్ వివేకానంద కాలనీలో కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, డివిజన్ ఇంఛార్జ్ గోరంట్ల మనోహర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపు కోసం డివిజన్‌లో గడపగడపకు బిఆర్ఎస్ పథకాలను విస్తృత ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని ఓటరు మహాశయులను కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మహిళలు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మరోమారు నన్నపునేని నరేందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వేముల నాగరాజు, నూకల రాణి, చిలువేరు పవన్, బానోత్ కిరణ్ నాయక్, రామశివ, పులిచేరి రమేష్, పాలకుర్తి హరిప్రసాద్, చెన్నూరి కిశోర్, బెజ్జాల సతీష్, చిమ్మని నవీన్ కుమార్, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జనగామ వార్త

# సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లా కలెక్టరేట్ సముదాయ కార్యాలయం ముందు " నేను కచ్చితంగా ఓటు వేస్తాను.. ఓటు హక్కు వినియోగం"పై ఏర్పాటు చేసిన ప్రత్యే సెల్ఫీ పాయింట్‌ను గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సెల్ఫీ దిగి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఓటుహక్కు నమోదు వినియోగంపై ఆవశ్యకతపై అనేక కార్యక్రమాల రూపాలలో విద్యార్థులకు ప్రజలకు అందరికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, నవంబరు 30న జరిగే ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు వేసేలా ఇంటింటి ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువతను అన్నివర్గాల వారిని మేల్కొల్పే విధంగా సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు



చేశామని, ఈ సెల్ఫీ పాయింట్ దగ్గర జనగామ పట్టణంలోని యువతీ యువకులు సెల్ఫీలు దిగి వారి యొక్క సోషల్ మీడియా, ఇంస్టాగ్రామ్, వాట్సప్‌లలో నేను ఓటరుగా గర్విస్తున్నా, నా ఓటును నేను పక్కాగా వినియోగించుకుంటున్నాను అనే నినాదంతో పోస్టు చేయాలన్నారు. స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్, డీఆర్‌డీవో డైరెక్టర్ మొగులప్ప, డీడబ్ల్యు ఓ జయంతి, కలెక్టరేట్ ఏవో పి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో జోరుగా మంత్రి దయాకర్‌రావు ప్రచారం

దేవరుప్పుల, నవంబరు 9 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలకేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా దేవరుప్పులలో కొత్తవాడలో ప్రచారంనిర్వహిస్తూ అక్కడి ప్రజల కష్టసుఖాలను అడిగి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియచేస్తూ ప్రచారం కొనసాగించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమ్మూరి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బచ్చన్నపేట, నవంబరు 9 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపుకోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, జంగిటి విద్యానాథ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నామినేషన్ వేసే కార్యక్రమంలో పాల్గొనడానికి బచ్చన్నపేట మండలం నుంచిభారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం కొమ్మూరి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని, అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో వంచ వెంకటరెడ్డి, కోడూరి మహాత్మాచారి, ఈదులకంటి వెంకటరెడ్డినడ, జ్యోతి భాస్కర్, అవదూత శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, గొల్లపల్లి అంజనేయులు, బాల్‌రెడ్డి, కర్ణాకర్, బుర్ర బాలమణి, బొమ్మెర్ల వేణు, వందన, భాగ్య, మినలాపురం సిద్దులు, సందెల రాములు, ఎద్దుహరీష్, వల్లాల శ్రీనివాస్, దేవరకొండ రమేష్,బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట చైర్మన్ శ్రీధర్‌రావు ఆర్థికసాయంతో చేయూత

చిల్పూర్, నవంబరు 9 ప్రభాతవార్త :

చిల్పూర్ మండల బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు సొంత గ్రామం పల్లగుట్టలో గ్రామంలో వికలాంగురాలైన వారి ఇంటికి పెద్దకొడుకుగా మారాడు. ఈసందర్భంగా లక్ష వ్యయంతో కిరాణం షాపు పెట్టించాడని, ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటున్నాడని, అదేవిధంగా పల్లగుట్టలోని దళితులకు, గొల్లకురుమలకు డప్పులు, ఒగ్గుడోళ్లు, కళాబృందం డ్రెస్సులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి

### - కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర

జఫర్‌గడ్, నవంబరు 9 ప్రభాతవార్త :



ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చని ప్రభుత్వాలు బుద్ధిచెప్పాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని కేజీతండా, టీబీతండా, రేగడి తండా, కస్నతండా, తిమ్మంపేట టుగల్ తమ్మడపల్లి ఐ గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామంలో ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ ఎలక్షన్ అప్పుడు ఓటేసుకుని గెలిచిన నాయకులు ఇప్పటివరకు ఏమీ పట్టించుకోలేదని, సరైన రోడ్డు సౌకర్యం లేదని ఇండ్లు కట్టియలేదని, విద్యార్థులకు సరైన పాఠశాలకూడా లేదని, ప్రభుత్వ ఆస్పత్రి లేదని, డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు పార్టీ అధికారంలోకి రాగానే తప్పకుండా అమలు చేస్తామని, తండాలను గ్రామపంచాయతీలుగా చేసి కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందో, బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి చెప్పాలని ప్రశ్నించారు. తండాలను జీపీలలుగా మార్చి రాజకీయ లబ్ధికోసమే ప్రకటించారని ప్రజలకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, ఇప్పటికైనా ప్రజలు గ్రహించి రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి బీఆర్ఎస్ పార్టీకి బుద్ధిచెప్పాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మండల అధ్యక్షులు నూకల ఐలయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నబోయిన భిక్షపతి, నాయకులు చిట్టిమల్ల కృష్ణమూర్తి, ముక్తార్ అలి సత్తిరెడ్డి, శ్రీనివాస్, డానియల్, రాజ్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం, వల్మిడిలో ఇంటింటా ప్రచారం చేసిన ఉషాదయాకర్‌రావు

పాలకుర్తి, నవంబరు 9 ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పాలకుర్తినియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటువేసి ఆయన అఖండ విజయంలోపాత్రులు కావాలని ఎర్రబెల్లి ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ఓటర్లను కోరారు. మండలంలోని ముత్తారం, వల్మిడి గ్రామాల్లో దయాకర్‌రావు విజయం కోరుతూ ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఓటర్లనుంచి అశేష ప్రజాస్పందన లభించింది. ఉషమ్మ రాకను ఆహ్వానిస్తూ మహిళలు, ఓటర్లు ఎదురెళ్లి ఆహ్వానించారు. ఈసందర్భంగా దయన్నకు ఓటువేసి గెలిపించుకుంటామని తమ ఆత్మీయతను వారు చాటుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామసర్పంచ్ కత్తి సైదులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## కొమ్మూరి నామినేషన్‌కు మద్దతుగా కదిలిన కాంగ్రెస్ సైన్యం

జనగామ టౌన్, నవంబరు 9 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో, సీపీఐ నాయకుల మద్దతుతో కలిసి ర్యాలీగా గురువారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తరలి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందచేశారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతోనే ఈరోజు నామినేషన్ వేయడం జరిగిందని, ఎన్నికలలో మీ ఆశీర్వాదం కావాలని, మీరిచ్చే బలంతోనే జనగామ నియోజకవర్గంను తెలంగాణలో మొదటిస్థానంలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతీ ఒక్కరు కూడా తనకు అండగా నిలబడి స్థానికుడినైనా తనను ఆశీర్వదించాలని, అదేతీరుగా స్థానికేతరులను తరిమికొట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు పరుస్తామన్నారు. బీఆర్ఎస్ వారి మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, గత పదేళ్లుగా వారి మాయమాటలతో మోసం చేశారన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎనిమిదేళ్లుగా ఈ ప్రాంతానికి ఎమ్మెల్సీగా ఉండి ఒక్కరూపాయి కూడా నిధులు కేటాయించలేదని, జనగామ మీద ప్రేమ ఉంటే ఈ ప్రాంతానికి నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. జనగామను దోచుకోవడానికే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాడు తప్పా ఈ ప్రాంత ప్రజల మీద ఎలాంటి ప్రేమ లేదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు, ప్రజాప్రతినిదులు, అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ లీగల్ సర్వీస్ డే సందర్భంగా ర్యాలీ

జనగామ టౌన్, నవంబరు 9 ప్రభాతవార్త :

జాతీయ లీగల్ సర్వీస్ డేను పురస్కరించుకుని చైర్మన్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జనగామ డి.రవీంద్ర శర్మ, సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సి.విక్రమ్, జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత ఆధ్వర్యంలో గురువారం లీగల్ సర్వీస్‌డే సందర్భంగా జిల్లా కోర్టునుంచి నెహ్రూ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీ జూనియర్ కళాశాల, గౌతమ్ ఆదర్శ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, డిఫెన్స్ న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు, పారా లీగల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ప్రజలందరికి న్యాయం అందుబాటులో ఉండాలని, ఆర్థికస్తోమత లేని వారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఎప్పుడు ప్రజలు అందుబాటులో ఉంటుందని ప్లకార్డ్స్‌తో రాజీ మార్గమే రాజామార్గం అని, చట్టాలను తెలుసుకో.. కష్టాలను వదులుకో, సత్వర న్యాయమే డీఎల్ఎస్‌సి ధ్యేయం అని ప్రజలకు చేరువయ్యేలా నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పారాలీగల్ వాలంటీర్స్ జనామ పట్టణంలో ప్రాంతంలో కరపత్రాలను పంపిణీ చేశారు.

# కలెక్టరేట్‌లో తనిఖీలు నిర్వహించిన జనరల్ అబ్జర్వర్ రవిష్‌గుప్తా ఐఏఎస్

<u>ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :</u>
తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ పరిశీలన నిమిత్తం కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా రవిష్‌గుప్తా ఐఏఎస్‌ను కేటాయించారు. ఈనేపథ్యంలో గురువారం జిల్లాకు వచ్చిన రవిష్‌గుప్తా ఐఏఎస్‌ను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందచేశారు. అనంతరం ఆయన కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి జిల్లాలోని ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా స్థితిగతుల గురించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



ఈసందర్భంగా వారు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో సర్వేలైన్ సిస్టం, మీడియా సెంటర్, కంట్రోల్‌రూమ్‌లను తనిఖీ చేసి నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను పరిశీలించారు. మీడియా సెంటర్‌ను తనిఖీ చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెయిడ్ ఆర్టికల్స్ గుర్తించి ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్‌మీడియా, వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం అని రాజకీయ పార్టీల కార్యకలాపాలను పరిశీలించాలని ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్యమాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల కమిటీలను వేసి ఎప్పటికప్పుడు పారదర్శకంగా నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని పరిశీలకులకు ఆయన వివరించారు. వారి వెంట జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, ఎన్నికల నోడల్ అధికారులు ఇస్మాయిల్, వినోద్‌కుమార్, చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ ఏవో పి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

<u>ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :</u>
జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి రిటర్నింగ్ అధికారులతో గురువారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ తుది దశకు చేరిన నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యాలయాల్లో చర్యలు తీసుకోవాలన్నారు. నామినేషన్ల స్క్రూటినీ, పోలింగ్ స్లిప్‌ల పంపిణీ, సాక్ష్యం యాప్, సువిధ అనుమతులు, సీ-విజిల్ ఫిర్యాదుల పరిష్కారం, పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీ తదితర ఎన్నికల



నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత రిటర్నింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల విధుల నిర్వహణలో ప్రతీ ఒక్క ఉద్యోగి అలర్ట్‌గా ఉంటు వెంట వెంటనే ఫిర్యాదులు, అనుమతులు పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాలకుర్తి రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు సీపీవో ఇస్మాయిల్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, డీపీవో రంగాచారి, డీడబ్ల్యు జయంతి, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన పాలకుర్తి

**-కనుచూపు మేర వరకు**

**మూడురంగులు**

<u>పాలకుర్తి, నవంబరు 9 ప్రభాతవార్త :</u>
పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యశస్వినిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి పాలకుర్తి ప్రజానీకం భారీగా పోటెత్తింది. ఈ కార్యక్రమానికి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి యశస్వినిరెడ్డి మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా రాజకీయాలకు సంబంధం లేకుండా మా ప్రాంత ప్రజల కష్టాలను తీర్చడానికి మా అత్త, మామ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో మా అత్త ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీనుంచి పోటీ చేయాలనుకున్నారు కానీ కొందరు ఝాన్సీ రెడ్డి పోటీలో ఉంటే గెలువలేము అన్న భయంతోనే రాజకీయంగా ఎదర్కోలేక వ్యక్తిగతంగా టెక్నికల్ కారణాలు సృష్టించి పోటీలో లేకుండా చేశారని ఆరోపించారు. కానీ మా అత్త ఝాన్సీ రెడ్డి ఆశయ సాధనకోసం నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా



మీ అందరి ఆడబిడ్డగా ఝాన్సీ రెడ్డి కోడలుగా ప్రతినిత్యం మీతోనే ఉండాలని, మీ మధ్య ఉండాలని, మీ కుటుంబంలో ఒక భాగస్వామినై మీ కష్టాలను తీర్చడానికి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి, మీ అందరి ఆశీస్సులతో ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ కుటుంబానిదని అన్నారు. రాష్ట్రంలో గత తొమ్మిదేళ్ల కేసీఆర్ కుటుంబం ప్రజలకు చేసిందేమీ లేదని, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న దయాకర్‌రావు పేరుకి మంత్రి తప్ప నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇండ్లు కానీ, మహిళా సాధికారత కోసం ఎలాంటి కార్యక్రమాలు కానీ నిరుద్యోగ యువతకోసం చదువుకునే విద్యార్థులకోసం రైతన్నలకోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ఎన్నికల ముందు దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి అంటూ మోసపూరిత హామీలతో ఓట్లు వేయించుకునే పనులు దయాకర్‌రావు చేస్తున్నాడని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ పుట్టిన గడ్డ ఈ పాలకుర్తి గడ్డ.. ఆనాడు రజాకార్లను ఉరికించి తరిమికొట్టిన ఘనత చాకలి ఐలమ్మది.. అదే స్ఫూర్తితో ఇప్పటి నయా నిజాం కేసీఆర్‌ను తరిమికొట్టేందుకు ప్రజలందరు సిద్దంగా ఉండాలని, కొత్త సంవత్సరం కొత్త ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కర్ణాటక రాష్ట్రంలో లా ఆరు గ్యారంటీల కార్డులను వెంటనే అమల్లోకి తీసుకొస్తామని, కాంగ్రెస్ పార్టీ చెప్పింది అంటే కచ్చితంగా చేసి తీరుతుందని, అందుకు నిదర్శనం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం ప్రతీ ఒక్కరు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తొమ్మిదేళ్లు, పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్‌రావుకు 15సంవత్సరాలు అవకాశం ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండని, తొమ్మిదేళ్ళలో చేయని అభివృద్ధి ఐదేళ్లలో చేసి చూపిస్తానని, ఈ ఇరవై రోజులు ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పనిచేయాలని, రాబోయే ఐదు సంవత్సరాలు మీకోసం పనిచేస్తానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తానని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ గెలుపకోసం బూత్‌స్థాయినుంచి ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# పాలకుర్తి వార్త

## నామినేషన్ వేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

<u>చిల్పూర్, నవంబరు 9 ప్రభాతవార్త :</u>



నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గురువారం నామినేషన్ వేశారు. కడియం శ్రీహరి పెద్దకుమార్తె కడియం ఫౌండేషన్ ఇన్‌చార్జి కావ్యతో నామినేషన్ వేయించారు. ఈసందర్భంగా భారీ ర్యాలీతో నియోజకవర్గ ప్రజలతో ఘన్‌పూర్ మండలకేంద్రంలోని శివాజీ విగ్రహం వద్దజరిగిన సభలో కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడిరాష్ట్రంలో నాకంటూ గుర్తింపు తీసుకవచ్చిన నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నా లక్ష్యం అని, మీరు ఇచ్చిన ఈ అవకాశంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, మీకు ఏనాడు తలవంపులు వచ్చేలా నడుచుకోలేదన్నారు. ఇంకా ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, కేసీఆర్‌నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలులో లేవని, ఆ పార్టీల నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రం సాధించిన తరువాత సీఎంగా పదేళ్లపరిపాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ఇక్కడ అమలు చేశారన్నారు. నియోజకవర్గ ఓటర్లు ఆత్మగౌరవానికి ఎలాంటి భంగం కలుగకుండా వారి విలువ పెంచేలా కృషిచేస్తానని కడియం శ్రీహరి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, జడ్పీచైర్మన్ పాగాలసంపత్‌రెడ్డి, మాదాసు వెంకన్న, బొల్లపల్లి కృష్ణ, సీనియర్ నాయకులు బెలిదె వెంకన్న, నరేందర్, గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంకు అప్పుతీర్చినా బంగారు ఆభరణాలు ఇవ్వని సీఈవో

**-న్యాయం చేయాలంటూ బాధితురాలు వేడుకోలు**

<u>రఘునాథపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త :</u>
బ్యాంకులో తీసుకున్న అప్పును అధికారులకు సకాలంలో చెల్లించినా కుదువ పెట్టిన బంగారు ఆభరణాలు ఇవ్వని సీఈవోపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఓ బాధితురాలు వేడుకుంటుంది. సంఘటనకు సంబంధించి బాధితురాలు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి పీఎసీఎస్‌లో గ్రామానికి చెందిన ఇల్లందుల విజయమ్మ-భిక్షపతి దంపతులు ఎనిమిది తులాల బంగారు ఆభరణాలను కుదువపట్టి బ్యాంకులో తీసుకున్న అప్పుకు సంవత్సరానికి ఒక్కసారి వడ్డీ చెల్లిస్తుందన్నారు. ఇదే క్రమంలో బ్యాంకు సీఈవోగా విదులు నిర్వహిస్తున్న బాధితురాలు దగ్గరి బంధువైన వంగ శ్రీనివాస్‌కు బ్యాంకు అప్పును చెల్లించేందుకు వెళ్లారు. కాగా, అదే అదనుగా భావించిన శ్రీనివాస్ బాధితురాలు వద్దనుంచి రూ.1లక్ష నగదుగా తీసుకుని బ్యాంకు అప్పును తీర్చినట్లు రికార్డులో పేరును నమోదు చేసుకున్నాడని, కుదువ పెట్టిన బంగారు ఆభరణాలు ఇవ్వమని సీఈవోను అడిగితే బ్యాంకు టైమ్ అయిపోయింది ఉదయం రండి ఇస్తానని నమ్మించాడని, దీంతో బాధితులు మరునాడు బ్యాంకుకు వెళ్లి బంగారం ఇవ్వమని అడగగా ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని గ్రామంలోని పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టగా బాధితులు బ్యాంకుఅప్పు కట్టినప్పటికీ బంగారం ఇవ్వలేదని సాక్ష్యులు తెలిపారు. ఏళ్ల గడిచినా బంగారం ఇవ్వకపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేసి ఆభరణాలు ఇప్పించి సదరు సీఈవోపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు బోరున విలపిస్తూ అధికారులను కోరారు.




# ప్రతి పౌరుడికి సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు**

**-జిల్లాకేంద్రంలో ఘనంగా న్యాయ సేవల దినోత్సవం**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రతి పౌరుడికి సత్వర న్యాయం అందించడమే లక్ష్యమని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయసేవల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన ర్యాలీని జిల్లాఆ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు ప్రారంభించి ప్రత్యక్షంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక జిల్లా కోర్టు వద్ద ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ నుండి తిరిగి జయశంకర్ విగ్రహం నుండి మళ్లీ జిల్లా కోర్టు వరకు ర్యాలీ కొనసాగింది. ఈసందర్భంగా జడ్జీ ప్రజలను,




విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 1987సంవత్సరంలో న్యాయసేవ అధికార సంస్థ యొక్క చట్టం ఏర్పాటు అయ్యిందనీ నవంబర్ 9న 1995లో మనుగడలోకి వచ్చిందన్నారు. పేద బలహీన వర్గాల వారికీ, చిన్న పిల్లలకి, మహిళలకు న్యాయసేవాధికార సంస్థ అన్ని వేళలా అండగా ఉంటుందని జడ్జీ తెలిపారు. ప్రజలందరికీ న్యాయ వ్యవస్థ మీద, చట్టాల మీద అవగాహన కల్పించడం కోసం ఈయొక్క ప్రత్యేక దినోత్సవం సందర్భంగా జిల్లా, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జడ్జీ తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల్లో పారా లీగల్ వాలంటీర్లు జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ కే.జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎన్.రామ్‌చంద్రా రావు, భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, అడ్వోకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, భూపాలపల్లి సిఐ రామ్‌నర్సింహ రెడ్డి, అన్ని కోర్టుల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మహిళలు

*భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంకు చెందిన మహిళలు కాంగ్రెస్ పార్టీలో గండ్ర సత్యనారాయణరావును గెలిపించాలని కోరుతూ చేరటం జరిగింది. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బేతెల్లి మధుకర్‌రెడ్డి, గంధం సంతోష్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. నాయకురాల్లు మాలతి, కోమల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ సెటిల్‌మెంట్‌పై అవగాహన

*భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త*




సీఎంపిఎఫ్ సెటిల్‌మెంట్ విషయంలో గురువారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. సింగరేణి జీఎం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంకు సీఎంపీఎఫ్ రీజినల్ కమీషనర్ హరి పచౌరి హాజరు కాగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా పర్సనల్ విభాగం అధికారులు, ఉద్యోగులకు ఉద్యోగి చనిపోయినప్పుడు అతని నామినేషన్ లేనప్పుడు సీఎంపీఎఫ్ ఏ విధంగా సెటిల్‌మెంట్ చేయాలనే విషయంలో అవగాహన కల్పించారు. జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ హరి పచౌరీ భాద్యతలు చేపట్టినప్పటి నుండి సీఎంపీఎఫ్‌లో సంస్కరణలు చేసి క్లయిమ్స్ ప్రాసెసింగ్ సులభతరం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, ఇన్స్‌పెక్టర్ చిరంజీవి, డివైపీఎం గుండు రాజు, క్రాంతికుమార్, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థిగా రవిపటేల్ నామినేషన్

*భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజక వర్గంలో తీన్మార్ మల్లన్నటీం తరపున ఇండిపెండెంట్ అభ్యర్థిగా రవిపటేల్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అద్యక్షుడు రజనికుమార్ ఆధ్వర్యంలో టీం సభ్యులతో భారీ ర్యాలీగా వచ్చి రిటర్నింగ్ ఆఫీసర్ రమాదేవికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన విద్య, వైద్యం, అవినీతి లేని రాజకీయ పరిపాలన లక్ష్యంగా ముందుకు వెళ్తామని, బహుజన నాయకుడు రవిపటేల్‌ను ఎంఎల్‌ఏగా ఎన్నుకోవాలని కోరారు. బీసీ బిడ్డగా నియోజక వర్గ ప్రజల ముందుకు వస్తున్న రవిపటేల్‌ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.




## సింగరేణిలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు

*భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త*



బొగ్గు నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి సింగరేణి యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బొగ్గు నాణ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, డీజీఎం కవీంద్ర, ఎస్ జోతి, అజ్మీర తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో ఆరు నామినేషన్లు

**-ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 9 :*



ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కీలక ఘట్టం ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా పినపాక నియోజకవర్గంలో గురువారం ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రేగా కాంతారావు, బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా వజ్జా శాములు, బీజేపీ ఆభ్యర్థింగా పోడియం బాలరాజు, స్వతంత్ర్య అభ్యర్థులుగా బట్టా విజయ్‌గాంధీ, వజ్జా జ్యోతి బసు, పూనెం రాజేష్‌లు నామినేషన్ పత్రాలు మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌కు అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు (3వ సెట్), స్వతంత్ర్య అభ్యర్థి పాల్వంచ దుర్గ(2వ సెట్)లు అందజేసినట్లు తెలిపారు. ఈ నెల 10న నామినేషన్ల దాఖాలు పర్వంకు చివరి రోజు కావడంతో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి నామినేషన్లు స్వీకరించనున్నారు. దీంతో చివరి రోజు మరి కొంతమంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఇప్పటి వరకు పినపాక నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సెల్ విభాగంగా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రేగా నామినేషన్

*పినపాక నియోజకవర్గ, ప్రభాతవార్త, నవంబర్9 :*



ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థింగా ప్రస్తుత ఎమ్మెల్యే రేగా కాంతారావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత తన స్వగ్రామైన కరకగూడెం గ్రామంలో తన మాతృమూర్తి రేగా నర్సమ్మ పాదాలకు నమస్కరించి ఆమె ఆశీర్వాదం స్వీకరించిన రేగా కాంతారావు మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంకు చేరుకున్నారు. పినపాక నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, అభిమానులు పార్టీ కార్యాలయంలో ముందస్తు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన నామినేషన్ పత్రాలతో ముఖ్యనేతలు వెంటరాగా మణుగూరు తహసీల్దార్ కాకార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. బీఫామ్‌తో పాటు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు ఈ సందర్భంగా ఆయన ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ న్యాయవాది పోనుగోటి కిషన్‌రావు, మణుగూరు పోశం నర్సింహారావు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల పార్టీ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, దారుగా తదితరులు పాల్గొన్నారు.

## తల్లి ఆశీర్వాదం తీసుకున్న రేగా

*మణుగూరు/కరకగూడెం, ప్రభాతవార్త, నవంబర్9:*



పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే రేగా కాంతారావు గురువారం నామినేషన్ వేసేందుకు బయలుదేరే ముందు తన స్వగ్రామం కరకగూడెంలో తన తల్లి రేగా నర్సమ్మ పాదాలకు నమస్కరించి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత అక్కడే వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంకు రాగా ఆయనకు అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ముందస్తు అభినందనలు తెలిపారు. మణుగూరు తహసీల్దార్ కార్యాలయంకు పార్టీ ముఖ్య నేతలతో వచ్చి పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌కు తన నామినేషన్ ప్రతాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



మహబూబాబాద్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నాళ్ల నర్సింహరావు, మండలసంఘం అధ్యక్షుడు గిరిధర్‌గుప్తాల ఆధ్వర్యంలో సంఘం సభ్యులు సుమారు 150మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ అభ్యర్థి మురళీనాయక్ సతీమణి ఉమమురళీ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గణపురపు అంజయ్యలు మురళినాయక్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకుల విధానాలు నచ్చక కాంగ్రెస్‌లోకి వలసలు వస్తున్నారని కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరిని కంటికిరెప్పలా కాపాడుకుంటామని అన్నారు. వారికి పార్టీలో సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ గెలుపుకోసం కాంగ్రెస్ కార్యకర్తలం దరు ఆహర్నిషలు కృషి చేయాలన్నారు. ఈ 20రోజులు సైనికుల్లా పనిచేసి పార్టీని విజయతీరాలకు చేర్చాలన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, మానుకోట నియోజకవర్గంలో విజయఢంకా మోగించనుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నాళ్ల నర్సింహరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీలో క్రీయాశీల పాత్ర పోషించి ప్రతి కార్యక్రమంలో ముందుండి తనవంతు కృషి చేసినా కనీసం పట్టించుకోకుండా అవమానాలకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో విసగు చెందిన మేము సంఘం సభ్యులతో కలసి చర్చించుకొని కాంగ్రెస్‌తోనే సంఘం అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరుతున్నామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ గెలుపుకై ఆహర్నిశలు కృషిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతురాజు, నిమ్మల శ్రీను, ఎడ్ల రమేష్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి

*మహబూబాబాద్, నవంబర్9, ప్రభాతవార్త*

భారత విప్లవోద్యమ యోధుడు చంద్రా పుల్లారెడ్డి 39వ వర్ధంతిని గురువారం పట్టణంలోని భూపతన్న కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పిట్టల సత్యం, భూతం వీరయ్యలు మాట్లాడుతూ.. భారతదేశం పేదరికంలో మగ్గిపోతుందని పేదవారు ఇంకా పేదలుగానే మిగిలిపోతుంటే సంపన్నులు మాత్రం మరింత సంపన్నులుగా మారుతున్నారన్నారు. దీనంతటికి దేశంలో ఉన్న సంపదనంతా పెట్టుబడిదారులకు పాలకవర్గాలు దోచిపెట్టడమే అన్నారు. రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. దేశ ప్రధాని మోడి అధికారంలోకి రాకముందు దేశంలో ఉన్న నల్లధనాన్ని వెలికితీసి బడుగ,బలహీన వర్గాలకు పంచిపెడుతానని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ప్రజాయుద్ధ పంథాలో వ్యవసాయ సాయుధ విప్లవ పోరాటాన్ని ప్రారంభించి కార్మిక నాయకత్వాన్ని ప్రారంభించి రైతులు, కూలీలు, విద్యార్థులు, మహిళలు, సంఘటిత, అసంఘటిత కార్మికుల పేద వర్గాలను కలుపుకొని విప్లవాన్ని పూర్తిచేసి ప్రజల సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సోషలిస్టు సమాజ వ్యవస్థ కోసం అసువులు బాసిన అమరవీరులకు విప్లవ జోహార్లు తెలియజేశారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ



నేడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర నిర్భంద పాలనకు వ్యతిరేకంగా అనేక కార్యాచరణలో సామ్రాజ్యవాద పోరాటాన్ని కొనసాగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక కిషన్, వెంకటేషం, నర్సయ్య, వెంకన్న, యాకయ్య, యమున తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి



*మరిపెడ, నవంబర్9, ప్రభాతవార్త*

ఈ నెల 11న హైద్రాబాద్‌లోని పేరెట్ మైదానంలో మధ్యాహ్నం 12గంటలకు జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు జీనక స్వామి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

గురువారం మండలకేంద్రంలో ఎంఆర్‌పిఎస్ నాయకులతో కలసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక పార్టీల నాయకులు, పార్టీలు మారినా ఎంఆర్‌పిఎస్ నాయకుల తలరాతలు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా ఉన్న హక్కుల సాధన కొరకు తలపెట్టిన విశ్వరూప మహాసభకు మేధావులు, విద్యావంతులు, పార్టీ నాయకులు భారీగా తరలివచ్చి మహసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, నరేష్, మల్సూర్, సిద్దం, అశోక్, పాపయ్య, లచ్చయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నామినేషన్‌లు దాఖలు

*మరిపెడ, నవంబర్, ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ స్థానానికి గురువారం నాలుగు నామినేషన్‌లు ధాఖలైనట్లు ఎన్కిల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహరావు తెలిపారు. ఖమ్మం జిల్లా ఇర్లపూడి గ్రామానికి చెందిన బాధావత్ రాజేష్‌నాయక్ రిపబ్లిక్‌పార్టీ ఆఫ్ ఇండియా నుండి నామినేషన్ దాఖలు చేయగా, మరిపెడ మండలం వెంకట్యతండాకు చెందిన గుగులోతు పార్వతి బహుజన పార్టీ నుండి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి సూర్యాపేట జిల్లాకు చెందిన జాటోతు రామచంద్రునాయక్ నామినేషన్ దాఖలు చేశారు. పోరిక ప్రమీల కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేశారు. నేటి వరకు మొత్తంగా 12నామినేషన్‌లు దాఖలు చేసినట్లు వారు తెలిపారు.

## ఇల్లందులో కనకయ్య గెలుపు ఖాయం

*గార్ల, నవంబర్9 ప్రభాతవార్త:*

నవంబర్30న జరిగే అసెంబ్లి ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుండి 20వేల మెజారిటితో కాంగ్రెస్‌పార్టి అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు ఖాయమని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ ధీమావ్యక్తం చేశారు. గురువారం స్థానిక పార్టిక్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమే మాట్లాడుతు మా నాయకులను విమర్శించే స్థాయి షాడో ఎమ్మెల్యే హరిఇసంగ్ నాయక్‌కు లేదని, పాలేరు, ఇల్లందులలో కాంగ్రెస్‌పార్టి గెలుపు ఖాయమైందని, ఓటమీ భయంతోనే మతిస్థిమితం లేకుండా మాట్లాడటం అదుపులో ఉండాలని ఘాటుగా సమాదానం ఇచ్చారు. మొన్నటి వరకు మానాయకుడు వడ్లమూడి దుర్గాప్రసాద్ ఇంటి చుట్టు ప్రదక్షణలు కాళ్ళబేరానికి వచ్చిన నీవు పార్టిమారగానే విమర్శించడం సరికాదని, నీసొంతపార్టిలోనే నాయకుల మద్యచిచ్చుపెట్టి ఆనందం పొందడం అందుకు ప్రజలు ఓటుద్వారా తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. బిఆర్ఎస్, బిజెపిపార్టిలు ఒకటేనని అనడానికి కాంగ్రెస్ నాయకులపై ఐటిదాఢులకు నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయమార్కెట్ కమిటి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, సొసైటీ డైరక్టర్ ఆడేపు వెంకటేశ్వర్లు, ఎస్సిసెల్ కన్వినర్ సుందర్, ఎస్టిసెట్ పర్తియా, సీనియర్ నాయకులు సురేష్‌యాదవ్, గుగులోత్ శ్రీనివాస్, పృధ్వ, కోలకుమార్, యాకూబ్‌పాష, మీరాపఠాన్, వీరస్వామి, నాగరాజు, అశోక్, సురేష్, వీరేందర్, లెనిన్, రవినాయక్, తదితరులున్నారు.

## విస్తృతంగా పోలీసులు తనిఖీ

*గార్ల, నవంబర్9 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మర్రిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఎస్సై బాదావత్ వెంకన్న ఆద్వర్యంలో పోలీసులు కేంద్రపోలీస్ బలగాలతో వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రానున్న అసెంబ్లి ఎన్నికల దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాకపోకలు చేస్తున్న పెద్ద, చిన్న వాహనాలను ఆపి లోపల క్షుణంగా తనిఖీలు చేస్తు వివరాలను తెలుసుక్నుట్లు ఎస్సై తెలిపారు. రానున్న ఎన్నికల దృష్ట్య మండల పరిధిలో వివిధ గ్రామాలలో కేంద్రబలగాలు కవాత్తు నిర్వహించారు. ఎన్నిలకలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు ఎవరు పాల్పడరాదని, ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు పోలీస్‌వారితో సహకరించాలని ఆయన సూచించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## మానుకోటలో ఎనిమిది నామినేషన్‌లు





*మహబూబాబాద్, నవంబర్9, ప్రభాతవార్త*

మహబూబాబాద్‌లో గురువారం ఒక్కరోజే వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు 8నామినేషన్‌లను దాఖలు చేశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నుండి నునావత్ రమేష్‌నాయక్ ఒక సెట్టు, అదేవిధంగా ఇండిపెండెంట్‌గా రెండవ సెట్టు నామినేషన్‌లు వేశారు. బిజెపి పార్టీ నుండి భూక్య బాలునాయక్ నామినేషన్ వేయగా, బిఎస్పి నుండి గుగులోతు శేఖర్ నామినేషన్ వేశారు. స్వతంత్ర్య అభ్యర్థిగా భూక్య మంగిలాల్ నామినేషన్ వేశారు. మార్క్సిస్ట్, కమ్యూనిస్ట పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నుండి జాటోతు బిచ్చనాయక్ నామినేషన్ వేయగా, స్వతంత్ర్య అభ్యర్థిగా ధరావత్ వెంకన్న, ధర్మసమాజ్ పార్టీ నుండి జాటోతు చక్రవర్తి నామినేషన్‌లు వేశారు. మొత్తంగా 8నామినేషన్‌లు వేయడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి తెలిపారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



*కురవి, నవంబర్9, ప్రభాతవార్త*

త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలను విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బాలగాని శ్రీను, అవిరే మోహన్‌రావు, కామిళ్ల వీరన్న, చిన్నం గణేష్, లక్ష్మయ్య, వీరన్న, కృష్ణ, వీరయ్య, రాజు, వీరన్న, రామచంద్ర, వినయ్ తదితరులు పాల్గొన్నారు. రాజోలు శివారు హరిదాసుతండా గ్రామపంచాయతీ పరిధిలోని బాలుతండా నుండి పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రమ్, గునిగంటి కమలాకర్‌ల సమక్షంలో భారీగా కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాలోతు వీరన్న, మంగిలాల్, సామా, వాలి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం




*మహబూబాబాద్, నవంబర్9, ప్రభాతవార్త*

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాదిస్తుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం 19వ వార్డులో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. దేశంలో అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ప్రధమస్థానంలో ఉందన్నారు. గతంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధిని సిఎం కేసిఆర్ కేవలం తొమ్మిది సంవత్సరాల్లోనే చేసి చూపించారన్నారు. సిఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. కేసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఆయన వెంట సోమ సుమతి, నిదిగొండ మధు, జగన్, భద్రయ్య, వెంకన్న, బాలు, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యం : ఎమ్మెల్యే అభ్యర్థి మురళినాయక్

## కాంగ్రెస్ పార్టీలో గ్రామాల్లో చేరికలు

నెల్లికుదురు,నవంబర్ 9, ప్రభాతవార్త



బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఆదరణ పెరిగిందని,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మానుకోట నియోజకవర్గంతోపాటు,తెలంగాణ ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అన్నారు. గురువారం మండలంలోని రాజులకొత్తపల్లి, తారాసింగ్ బావితండా, నల్లగుట్టతండా, రత్తిరాంతండా, నెల్లికుదురు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా, ఆయా గ్రామాల్లోని ప్రజలు బ్రహ్మారథం పడ్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు.తాను ప్రజల మనిషినని,ప్రజా సమస్యలు తెలుసునని తనను గెలిపిస్తే ప్రజల సమస్య తన సమస్యగా భావించి తీరుస్తామన్నారు.కాచికల్ నుండి ఎర్రబెల్లిగూడెం వరకు కనీసం రోడ్డును వేయలేని స్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందన్నారు.తాను ప్రచారం బాగంగా గ్రామాల్లో తిరుగుతుంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతతో అపూర్వ ఆదరణ లబిస్తుందన్నారు.అయా గ్రామాల్లోని ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతామంటు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం శుభ పరిణామన్నారు.మానుకోట బిడ్డగా మీ మురళినాయక్ చేతిగుర్తుపై ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, కాసం లక్ష్మారెడ్డి,రంజిత్‌రెడ్డి,మాజీ జడ్పీటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, వెన్నం క్రాంతి,సలుగు హన్మంతు, పులి వెంకన్న, పూర్ణచందర్,రత్నపురం యాకయ్య, కొంరెల్లి, శ్రీనివాస్, నర్సయ్య, సమ్మయ్యలతోపాటు అయా గ్రామాల పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నర్సింహులపేట,నవంబర్ 9,ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం దంతాలపెల్లి,నర్సింహులపేట మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో డాక్టర్ రామచంద్రునాయక్ సమక్షంలో దాదాపు 2వందల మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో వంతడపల మాజీ సర్పంచ్ యాకయ్య,పెద్దముప్పారం నాయకులు నవీన్‌రెడ్డి,దంతాలపెల్లి నాయకులు బాలాజీ ఆధ్వర్యంలో చేరారు.

## బిజెపి బిఆర్ఎస్‌లను ఓడించాలి

కేసముద్రం, నవంబర్ 9, ప్రభాతవార్త



మతతత్వపార్టీ బిజెపిని, నియంత పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. కేసముద్రంలోని ధర్మన్నభవన్‌లో గురువారం నిర్వహించిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతూ దళితులు, మైనారిటీలపై దాడులు కొనసాగిస్తూ, కార్పోరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చే విధంగా కేంద్రంలోని బిజెపి తన పాలనను కొనసాగిస్తున్నదని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలకులు తెలంగాణాను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. గతంలో ఇచ్చిన వాగ్దానాలను పూర్తి స్థాయిలో అమలు పరచకుండానే మళ్లీ ఈసారి ఎన్నికల్లో మాయమాటలు వల్లిస్తూ మాటలగారడి చేస్తున్న బిఆర్ఎస్ మరోమారు గద్దెనెక్కే ప్రయత్నంలో ఉందన్నారు. ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కివేస్తూ రాష్ట్రంలో బిఆర్ఎస్ అరాచక పాలనను కొనసాగిస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఈ రెండు పార్టీలకు ఈ ఎన్నికల్లో ఇంటికి పంపించాలని అన్నారు. సమావేశంలో నాయకులు కాసు సాయిచరణ్, దాసరి లింగస్వామి, చొప్పరి శరత్ పాల్గొన్నారు.

## ఫొక్‌డాన్స్ పోటీల్లో కల్వల విద్యార్థుల ప్రతిభ

కేసముద్రం రూరల్, నవంబర్9, ప్రభాతవార్త

మహబూబాబాద్‌జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా విద్యాశాఖ నిర్వహించిన జిల్లాస్థాయి ఫొక్‌డాన్స్ పోటీలలో కల్వల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చి తృతీయ బహుమతి పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బందారు నరేందర్, ఉపాధ్యాయులు వెంకట్రాం నర్సయ్య, తండా సదానందం, రోజారాణి, నాగేందర్, భిక్షపతి, ఏకాంబ్రం, రత్నమాల, రాజేంద్ర, రాము, బలరాం, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి, లక్ష్మీనారాయణ, సునీల్, రాధ తదితరులు విద్యార్థినీలను అభినందించారు.



## ప్రజలపై విశ్వాసం ఉంది

### -అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపించబోతున్నాయి

### -పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే రేగా

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్9:



ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అనూహ్య విజయం దక్కించుకోబోతుందని ప్రజల పట్ల తమకు పార్టీకి సంపూర్ణ విశ్వాసం ఉందని పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి , ప్రస్తుత ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తార్వత సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే దిశా నిర్దేశం చూపించాయని అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోనే ఘన విజయం సాధించబోతున్నామని అన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధన చేసిన కేసీఆర్ 10 ఏళ్ల తెలంగాణలో వందేళ్ల అభివృద్ధిచేసి చూపారని ఆయన తెలిపారు. భవిష్యత్ బాగుండాలన్న బంగారు తెలంగాణ కల సాకారం కావాలన్నా కేసీఆర్ వల్ల మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ న్యాయవాది పోనుగోటి కిషన్‌రావు, మణుగూరు పోశం నర్సింహారావు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల పార్టీ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, దారుగా తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు సేవించి వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని జడ్‌వీరభద్రాపురం గ్రామానికి చెందిన ఇర్ప జంపన్న (25) అనే యువకుడు గురువారం పురుగుమందు సేవించి మృతిచెందాడు. జడ్.వీరభద్రాపురం గ్రామానికి చెందిన మృతుడు జంపన్నను కుటుంబసభ్యులు మందలించారని మనస్థాపానికి చెంది ఇంట్లో ఉన్న పురుగు మందును తాగాడు. కుటుంబసభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేస్తుండగా చికిత్స పొందుతూ జంపన్న మృతిచెందాడు. కేవలం ఇంట్లో వాళ్ళు మందలించారని మనస్థాపంతో జంపన్న పురుగుల మందు తాగి చనిపోయాడని, మృతుడు జంపన్న తండ్రి వీరయ్య దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యశస్వినిరెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయం

పెద్దవంగర, నవంబర్9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీకి అధికారం అందించి తెలంగాణను కాపాడుకోవాలని, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి నామినేషన్ గురువారం వేస్తున్నందున మండలం నుండి అన్నిగ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారన్నారు. తెలంగాణరాష్ట్రం ఏర్పాడ్డాక కూడా బతుకులు మారలేదని, తెలంగాణను కాపాడుకోవాలంటే అధికారం కాంగ్రెస్‌కు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ముక్తార్‌పాషా, సోమన్న, సతీష్, యాకరాజు, వినోద్, ఉప్పలయ్య, దేవేంద్ర, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి డోర్నకల్ అభివృద్ధి చేసిచూపిస్తా

నర్సింహులపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో డోర్నకల్ ప్రజలు తనను ఆదరించి గెలిపించినట్లైయితే డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తామని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా మండలంలోని పడమటిగూడెం,వంతడుపల,పెద్దనాగారం,నోకియ తండ, పిచ్చిరాం తండా,జగ్గుతండ,గోపతండాల్లో విస్తృతంగా పర్యటించి రాబోవు ఎన్నికల్లో తనను గెలిపించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6గ్యారెంటీలను అమలు చేయనుందన్నారు.అధికార బిఆర్ఎస్ పార్టీ పాలనపై విసుకుచెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్దంగా ఉన్నారన్నారు.కార్యకర్తలు సైనికుల్లా 20రోజులు ఇంటింటి ప్రచారం చేసి గెలుపుకోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలతిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,నాయకులు రమేష్,రవీందర్‌రెడ్డి,చిర్ర సతీష్‌గౌడ్,వెంకన్న,ఏకె ఖాన్ తదితరులు పాల్గొన్నారు.






# ఆదివాసీలకు ప్రాధాన్యతనిచ్చే పార్టీలకే మద్దతు

### తుడుందెబ్బ నేతల వెల్లడి

**గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివాసీలకు ప్రాధాన్యతనిచ్చే పార్టీలకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తుడుందెబ్బ మద్దతు ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావులు స్పష్టం చేసారు. గూడూరులో గురువారం జరిగిన ఆదివాసీ సంఘాల సమావేశంలో ఈ నిర్ణయం తీసకున్నట్లు వారు ప్రకటించారు. మానుకోట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆదివాసీల ఓట్లు 34వేలు ఉన్నాయని, ఓటు బ్యాంకును వాడుకుంటున్న రాజకీయ పార్టీలు ఆదివాసీలకు తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. గూడూరు ఏజెన్సీ మండలంలో రాజకీయంగా ఆదివాసీలకు అన్యాయం జరుగుతున్నదన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎంపిపి, జెడ్పీటీసి పదవులు ఆదివాసీలకు దక్కడం లేదన్నారు. ఈ పదవులను ఆదివాసీలకు కేటాయించే రాజకీయ పార్టీకే తుడుందెబ్బ మద్దతు ఉంటుందన్నారు. గత స్థానిక ఎన్నికల్లో ఎంపిపి, జెడ్పీటీసి పదవులను ఒకే వలస లంబాడ వర్గానికి కేటాయించి ఆదివాసుల రాజకీయ భవిశ్యత్తును సమాధి చేసారని ఆరోపించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో గూడూరు మండలంలో ఎంపిపి, జెడ్పీటీసి స్థానాలను ఆదివాసీలకు కేటాయిస్తామని హామీ ఇచ్చే రాజకీయ పార్టీకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆదివాసీల మద్దతు ఉంటుందని, ఆ పార్టీ అభ్యర్థికే తమ ఓట్లు వేసి గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 37 గూడాల దొర పటేళ్ళ, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, సర్పంచ్ పూనెం యాకయ్య, పూనెం ఎర్రయ్య, కొట్టెం వజ్జయ్య, మంగయ్య, మూతి బుచ్చిరాములు, బిజ్జ పొట్టయ్య, దనసరి రవి, ముయ్యబోయిన వెంకన్న, పొనక సురేందర్, వెంకన్న, పాపయ్య, రవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

గ్రామాల సమగ్ర అభివృద్ధి బిజెపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. మండలం లోని సరస్వతినగర్, బ్రాహ్మణపల్లి, ఇప్పలతండా గ్రామాలలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నేరుగా పంచాయతిలకు విడుదల చేస్తున్న నిధుల ద్వారానే ఇన్నేళ్లుగా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. స్థానికుడిగా ఉన్న తనకు ఎమ్మెల్యేగా ఈసారి అవకాశం ఇవ్వాలని, బిజెపికి ఓటు వేసి గెలిపిస్తే నిత్యం ప్రజల మధ్యనే ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఈ గ్రామాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి బిజెపిలో చేరిన పలువురికి హుసేన్‌నాయక్ పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా రమేష్‌నాయక్ నామినేషన్

### గూడూరు కాంగ్రెస్‌లో అయోమయం

**గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

గూడూరు కాంగ్రెస్‌లోని వర్గపోరు తిరుగు బాటు బావుటా ఎగురవేసే వరకు వచ్చింది. ఇన్నిరోజులుగా కొనసాగుతూ వస్తున్న ఇంటిపోరు బహిరంగపోరుగా మారింది. ఇంతకాలం మండలంలో పార్టీని కాపాడుకుంటూ వస్తున్న తమకు సరైన గుర్తింపు, ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మాజీ ఎంపిపి, ప్రస్తుత గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేసి అందరిని ఆశ్చర్యానికి గురిచేసారు. దీంతో గూడూరు కాంగ్రెస్‌లో అయోమయ పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్‌పార్టీ నుండి మానుకోట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఆశించిన వారిలో రమేష్‌నాయక్ కూడా ఒకరు. గడచిన రెండు దఫాల ఎన్నికల్లో కూడా టికెట్ ఆశించి భంగపడ్డ రమేష్‌నాయక్ తన పట్టు విడవకుండా ఈసారి కూడా పార్టీ టికెట్ ఆశిస్తూ అధిష్టానానికి ధరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. పార్టీ అధిష్టానం మురళీనాయక్‌కు టికెట్ ఇవ్వడంతో నియోజకవర్గ కాంగ్రెస్‌లో నెలకొని ఉన్న ఉత్కంఠకు తెర పడింది. అయితే ఇంతకాలం బలరాంనాయక్, మురళీనాయక్ వర్గాలుగా విడిపోయి వేరువేరు గ్రూపులుగా పార్టీ కార్యకలాపాలు కొనసాగించిన విషయం తెలిసిందే. గూడూరు మండలంలో ఈ వ్యవహారం ఒకడుగు ముందుండగా రెండు పార్టీ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేసుకొని ముందుకు సాగిన విషయం కూడా తెలిసిందే. టికెట్ ఆశించిన బలరాంనాయక్, మురళీ నాయక్‌లు వేరువేరుగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించినట్లుగానే గూడూరు మండలంలో కూడా తమ వర్గీయులతో గ్రామాల్లో పర్యటించి ఆధిపత్యం కోసం ప్రయత్నించారు. ఎట్టకేలకు పార్టీ మురళీనాయక్‌కు టికెట్ ఇవ్వడంతో ఒక్కసారిగా ఆయన వర్గానిది పైచేయిగా మారిపోయింది. గ్రూపుల కారణంగా ఎన్నికల్లో పార్టీకి, అభ్యర్థికి నష్టం జరిగే అవకాశం ఉండడంతో నాయకుల మధ్య సమన్వయానికి డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, అభ్యర్థి మురళీనాయక్‌లు ప్రయత్నాలు ప్రారంభించిన నేపథ్యంలో పార్టీ టికెట్ అందుకున్న రెండవ రోజే మురళీనాయక్ గూడూరు నాయకులతో మంతనాలకు శ్రీకారం చుట్టారు. బలరాంనాయక్ వర్గంగా ఉన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్‌లతో పాటు వారి అనుచరగణాన్ని ప్రసన్నం చేసుకునే విధంగా చర్చలకు తెరలేపారు. పార్టీ గెలుపే లక్ష్యంగా అందరు కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే ఆ తర్వాత పరిణామాల క్రమంలో రమేష్‌నాయక్ ఇందుకు సానుకూలంగా లేని పరిస్థితి ఏర్పడింది. కలసి పోవాలన్న ప్రతిపాదనలను విభేదించిన రమేష్‌నాయక్‌ను ఒప్పించేందుకు ఆయన తోటి నాయకులు, అనుచరగణం కూడా విఫలయత్నం చేసినట్లు తెలిసింది. ఈ పరిస్థితిలో మండల కాంగ్రెస్‌పార్టీలో ఏ పరిణామాలు చోటు చేసుకోనున్నాయోనన్న చర్చ రాజకీయవర్గాల్లో కొనసాగుతున్న తరుణంలోనే రమేష్‌నాయక్ గురువారం పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసారు. ఈ వ్యవహారం రాజకీయవర్గాల్లో మరోమారు చర్చనియాంశంగా మారింది. ఇన్ని సంవత్సరాలుగా పార్టీని కాపాడు కుంటూ వచ్చిన రమేష్‌నాయక్‌తో మాట్లాడి ఆయనను ఒప్పించే ప్రయత్నం చేయడంలో జిల్లా పార్టీ పెద్దలు పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తున్నందువల్లనే ఆయన నామినేషన్ వేసే వరకు వెళ్లారని ఆయన ఫాలోవర్స్ వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉండగా మానుకోట అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిత్వం కొరకు మూడు సార్లు చేసిన ప్రయత్నం ఫలించనందువల్లనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు గురువారం నామినేషన్ వేసిన సందర్భంగా రమేష్‌నాయక్ మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. ఇంతకుముందు రెండుసార్లు టికెట్ ఆశించి భంగపడ్డ తాను ఈసారి కూడా చివరి వరకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదని, పార్టీ పరంగా తాను, తన కుటుంబం ఎంతో నష్టపోయిందని, అందుకే రెబల్‌గా నామినేషన్ వేసానని ఆయన స్పష్టం చేసారు. నియోజకవర్గంలో తన సానుభూతిపరులు తన వెంటే ఉంటారని చెప్పుకొచ్చారు. నియోజనవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య హోరాహోరీ ఎన్నికల పోరు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్‌పార్టీలో చోటు చేసుకున్న ఈ పరిణామం ఎటు దారితీయనుందోనని పలువురు చర్చించుకుంటున్నారు.



# ఓటు హక్కును జన్మహక్కుగా భావించాలి

### జిల్లా కలెక్టర్ శశాంక



**కేసముద్రం, నవంబర్ 9, ప్రభాతవార్త**

ప్రజలు తమ ఓటు హక్కును జన్మహక్కుగా భావించాలని, ఓటు హక్కు వినియోగించుకోలేకపోతే వ్యక్తిగత భావ స్వేచ్ఛను కోల్పోయినట్లేనని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శశాంక అన్నారు. కేసముద్రం మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వసతుల కల్పనపై పర్యవేక్షించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఓటరు చైతన్య అవగాహన కార్యక్రమాల్లో కూడా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోకపోతే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు హరించుకుపోతాయని, ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోతామని అన్నారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ మార్పు యువత నుండే మొదలు కావాలన్నారు. దేశంలో 60శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని, ఇది యువత ఆలోచించాల్సిన విషయమని అన్నారు. ఎన్నికల్లో సరైన నాయకుడిని ఎన్నుకునే హక్కు యువతకే ఉందని, తాత్కాలిక తాయిలాలకు అత్యంత విలువైన ఓటు హక్కును అమ్ముకోవద్దని, ప్రలోభాలకు లొంగవద్దని, ఒత్తిళ్లకు గురి కావద్దని అన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలపై వెంటనే స్పందిస్తామని హామీ ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల సందర్శన సందర్భంగా కేంద్రాల వద్ద వీల్ చైర్లు వచ్చి వెళ్లే విధంగా ర్యాంపుల నిర్మాణాం చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న భవనాల్లో త్రిఫేస్ విద్యుత్ సరఫరా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, డిఇఓ రామారావు, డిడబ్ల్యుఓ వరలక్ష్మి, తహసిల్దార్ దామోదర్, ఎంపిడిఓ రవీందర్, సిడిపిఓ డెబోరా పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభ స్థలాన్ని పరిశీలించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఈ నెల 17న పరకాలలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభ స్థలాన్ని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గురువారం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరిగే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం పక్కా అని ఆశభావం వ్యక్తం చేశారు. మూడోసారి కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం జరుగుతుందని పరకాల నియోజకవర్గం నుండి మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం కూడా గ్యారంటీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా లని రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, దామెర మొగిలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి

ప్రభాతవార్త- బాలసముద్రం: భారతీయ జనతా పార్టీ మీడియా సెంటర్‌ను పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావుపద్మ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి వర్యులు అశ్వినికుమార్ చౌబే చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, కేసిఆర్ ప్రభుత్వం, కేజ్రీవాల్ ప్రభుత్వం రెండు కలిసి లిక్కర్ మాఫియాగా మారి ప్రజల ఆరోగ్యాన్ని, ధనాన్ని దోచుకుంటున్నారన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ రెండు కూడా అవినీతిమయమైన



కుటుంబ పార్టీలు ఈ రెండు పార్టీలలో ఏ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చినా రాష్ట్రాన్ని మొత్తం దోచుకోవడం తప్ప ప్రజలకు ఎటువంటి మేలు జరగద న్నారు. కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం దేశంలో ఉన్న అవినీతిని పారదోలేందుకు కృషి చేస్తుంటే కాంగ్రెస్ బీఆర్ఎస్‌లు మాత్రం అవినీతి పార దోలేందుకు కృషి చేస్తుంటే కాంగ్రెస్, టిఆర్ఎస్‌లు మాత్రం అవినీతిని పెంచి పోషిస్తున్నా యన్నారు. ఈకార్య క్రమంలో వరంగల్ ఈస్ట్ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, రాజేశ్వరరావు, వరంగల్ పార్లమెంట్ ప్రభారి మురళీధర్‌గౌడ్, చాడా శ్రీనివాస్‌రెడ్డి, దేశిని సదానందం, చాడ స్వాతి, కందకట్ల సత్యనారాయణరావు, మాచర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దీవెనలతో ఐదోసారి తొలి అడుగు వేస్తున్నా

మొదటి పేజీ తరువాయి : పార్టీ అధ్యక్షులు కేసిఆర్ నా నిబద్ధతను గురించి 2009 సంవత్సరం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశాలు ఇస్తున్నానన్నారు. ఐదో సారి నన్ను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించి నందుకు కేసిఆర్‌కి సహకరించినందుకు కేటీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. స్వరాష్ట్ర సాధనకై కేసిఆర్ పిలుపుతో ఎమ్మెల్యే పదవికి సైతం రాజీనామా చేసి రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో భాగస్వామ్యం అయినందుకు గర్వస్తున్నా మన్నారు. రాష్ట్ర సాధన కోసం నియోజకవర్గ కేంద్రంగా వినూత్న రీతిలో ఉద్యమం శాన న్నారు. రైల్వే రోకో, సడక్‌బంద్, వంట వార్పు, అసెంబ్లీపై నల్ల జెండా పాతి వినూత్న రీతిలో ఉద్య మాన్ని ఉదృతం చేశామన్నారు. కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ అభివృద్ధి సంక్షే మాన్ని జోడెద్దులుగా ముందుకు తీసుకెళ్తు న్నారన్నారు. వరంగల్ పశ్చిమ నియోజ కవర్గ ఒక విభిన్నమైనదన్నారు. మేధావులు, ఉద్యోగులు, వ్యాపారులు,



జర్నలిస్టులు, కూలీలు, ఆటో డ్రైవర్ కార్మికులు (ఆటోస్ టూ అకాడ మేషన్స్) నియోజ కవర్గంలో ఉన్నారన్నారు. ఇప్పుడు తిరు గుతూ ప్రతిపక్ష పార్టీలు కరోనా సమ యంలో ఏ ఒక్కరికి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మేము స్వతహాగా నియోజకవర్గ వ్యాప్తంగా 46వేల కుటుంబాలకు నిత్యవసర వస్తువుల పంపిణీతో పాటు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యంపై సమీక్షిస్తూ వారికి మనోధైర్యం నింపడం జరిగిందన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎగిరేది గులాబి జెండానే అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రియాదవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను జకరియా, నర్లగిరి రమేష్, కపిలవాయి రాంబాబు, నల్ల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేసీఆర్ చేతిలో ఉంటేనే భద్రం

## మాట ఇస్తే మడమ తిప్పని సీఎం కేసీఆర్

## ఆపద...సంపదలో ఉన్న నన్ను మూడోసారి ఆశీర్వదించండి

## వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్

## శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఐనవోలు,ప్రభాతవార్త

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుంచిన సిఎం కేసీఆర్ చేతిలో ఉంటేనే భద్రంగా ఉంటుందని భావించిన ప్రజలు మళ్లీ బిఆర్ఎస్‌కేపట్టం కడ తారని వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీమల్లి కార్జున స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ వస్తున్న



సమాచారం అందుకున్న ప్రజాప్రతి నిధులు, పార్టీ శ్రేణులు ఆలయానికి చేరుకున్నారు. అనం తరం రెడ్డిపాలెం గ్రామంలోని చర్చిలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడారు. రెండు పర్యా యాలు ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నాటి నుండి సీఎం కేసీఆర్, మంత్రుల సహ కారంతో వర్ధన్నపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కళ్ల ముందుం దని సంక్షేమం ప్రతి గడపలో ఉందన్నారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని యువత ఉపాధి కల్పన కోసం అనేక కార్య క్రమాలు చేపట్టడం జరిగిం న్నారు. మాట ఇస్తే మడమ తిప్పని సీఎం కేసీఆర్ తెలంగాణ తెస్తానని తీసుకొచ్చి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలు త్రాగునీరు, సాగునీరు, 24గం టల ఉచిత కరెంట్‌తో పాటు బిఆర్ఎస్ మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలు ప్రజలు గుండెల్లో నిలిచా యన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేను నా నిబద్ధత, పని విధానం ప్రజలతో మమేకమై మెదిలిన పద్ధతి వారికి తెలుసు కాబట్టి నన్ను ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జరుగుతున్న పనులు కొనసాగించేలా మిగిలిన వాటిని పూర్తి చేసి వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్ది ప్రజల రుణం తీర్చుకోవాలనే ఆకాంక్షతో ప్రజలకు వివరిస్తున్న క్రమంలో నిండు మనస్సుతో ఆశీర్వ దిస్తున్నారని చెప్పారు. ఎప్పుడు ప్రజల్లో లేని కాంగ్రెస్, బిజెపి



అభ ్యర్థులు మార్పు కోసం వస్తున్నామని సమాజంలో జరిగిన అరాచకాలను ప్రజలు గమనిస్తారన్నారు. ఆ పద సంపదలో ఉన్న నన్ను మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జె ల శ్రీరాములు, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, జిల్లా రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ ఎల్లావుల లలిత యాదవ్, కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, అరుణ, ఏఐఎఫ్ సెక్రటరి అరూరి విశాల్, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార ్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంపావలి, మండల నాయకులు మజ్జిగ జైపాల్, పల్లకొండ సురేష్, దువ్వెల్లి కొమురయ్య, బరిగెల సదా నందం, గూబ అరుణ్‌కుమార్, శ ంకర శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర

భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త




భూపాలపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా గండ్ర వెంకట రమణారెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, మంజూర్ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, చెల్పూర్ శివాల యంలో శివపార్వతులను, పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి, గండ్ర గౌతమ్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. గండ్ర వెంకట రమణారెడ్డి నామినేషన్‌ను తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, తొలి శాసనసభ మాజీ సభాపతి, ఎంఎల్సీ సిరికొండ మధుసూదనా చారి, ఎంఎల్సీ, భూపాలపల్లి ఎన్నికల ఇంచార్జీ బస్వ రాజు సారయ్య, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు.

# ఎన్నికల తనిఖీల్లో నగదు పట్టివేత

మహబూబాబాద్, నవంబర్9, ప్రభాతవార్త



రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల తనిఖీల్లో భాగంగా గురువారం నగదు పట్టుబడింది. ఫ్లైయింగ్ స్క్వాడ్ స్వామాజ్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని స్థానిక డాక్టర్ స్ట్రీట్‌లో తనిఖీలు చేస్తున్న క్రమంలో వ్యాపారస్తుని వద్ద రూ.9,29,300 నగదును అదుపులోకి తీసుకున్నామన్నారు. అతన్ని విచారించగా మార్కెట్‌లో వ్యాపారం చేస్తానని తన వ్యాపారం నుండి వచ్చిన నగదును బ్యాంకులో డిపాజిట్ చేయడానికై వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. కొంత నగదుకు ఆధారాలు చూపించినా మరికొంత నగదుకు ఆధారాలు లేకపోవడంతో నగదును జిల్లా నోడల్ అధికారికి అందజేయడం జరిగిందన్నారు. బాధితులు అట్టి నగదుకు సంబంధించిన పూర్తి వివరాలను 7రోజుల లోపు తీసుకొస్తే తిరిగి ఇచ్చేస్తామని లేనియెడల ఐటి అధికారులకు అప్పగించడం జరుగు తుందన్నారు. తిరిగి ఎన్నికలు పూర్తి అయిన తర్వాత వివరాలతో వస్తే బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో టౌన్ సిఐ సతీష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో కొనసాగిన నామినేషన్ల పర్వం

వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త



జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో గురువారం ఇండిపెండెంట్ అభ్యర్థులు అలాగే వివిధ పార్టీల నుంచి 14 మంది అభ్యర్థులు 16 నామినేషన్లను రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాకు అందజేశారు. ఇందులో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాజనాల శ్రీహరి ఇదివరకే నామినేషన్ వేసిన విషయం విధితమే. గురువారం మరోసెట్ నామినేషన్ ధృవ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.